

STAY UPDATED IN REAL-TIME WITH OUR WHATSAPP CHANNEL



GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం - ప్రజలకోసం

తెలుగు దిన పత్రిక

CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 120 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 గురువారం 17 జూలై 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్





## ట్రంప్ ప్రకటనలపై సమాధానం ఇవ్వాలి

### పార్లమెంట్ వేదికగా ప్రధాని స్పందించాలి

### ఎక్స్ వేదికగా కాంగ్రెస్ నేత జైరామ్ డిమాండ్

**న్యూఢిల్లీ,జూలై16(సమయజ్యోతి):**



ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న తరుణంలో ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ప్రశ్నల వర్షం కురిపించడానికి సమాయత్తం అవుతోంది. భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ తానే చేశానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పునరుద్ఘాటించిన సంగతి తెలిసిందే. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలపై పార్లమెంట్‌లో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కాంగ్రెస్ కార్యదర్శి జైరాం రమేశ్ భారత్‌తో వాణిజ్య ఒప్పందంపై ట్రంప్ చేసిన వ్యాఖ్యాలను ట్యాగ్ చేస్తూ సామాజిక మాధ్యమంలో ఓ పోస్టు చేశారు. అందులో భారత్ పాక్ మధ్య అణు యుద్ధాన్ని తానే అపానని ట్రంప్ 23 సార్లు పునరుద్ఘాటించారు. ఈ నెల 21 నుంచి వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు జరగనున్నాయి. లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రధాని మోదీ దీనిపై స్పష్టమైన సమాధానం చెప్పాలి. దేశ ప్రజలు తెలుసుకోవాలనుకుంటున్నారని జైరాం రమేశ్ పోస్టులో పేర్కొన్నారు. భారత్ పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం తానే చేశానని ట్రంప్ తాజాగా సోమవారం మళ్లీ పునరుద్ఘాటించారు. మే 10 నుంచి ట్రంప్ భారత్ పాక్ మధ్య సయోధ్య కుదిర్చినట్లు– సోషల్ మీడియాలో ప్రకటిస్తూ వస్తున్నారు.

## దసరా నాటికి ఉప్పల్ ఫ్లై ఓవర్ పూర్తి

### పనుల తీరును పరిశీలించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్,జూలై16(సమయజ్యోతి):**



ఉప్పల్ రింగ్ రోడ్డు నుంచి నారపల్లి వరకు 8 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పేనులు శరవేగంగా జరుగుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. వచ్చే దసరా నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుధవారం ప్రభుత్వం విఫ్ బీర్ల ఐలయ్య, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి వంతెన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..

యాదగిరిగుట్ట భువనగిరి వరంగల్ జాతీయ రహదారిపై దాదాపు 8 సంవత్సరాల క్రితం ప్రారంభించిన పనులు ఆర్థిక వనరులు, ఇతర కారణాల

## సవాళ్లు విసరడం...పారిపోవడం రేవంత్ నైజం

### ఇలాంటి వారు పదవుల్లోకి వస్తారని అంబేడ్కర్ ఊహించలేదు

### దళిత బంధు సాధనసమితి సమావేశంలో కెటిఆర్ ఫైర్

**హైదరాబాద్,జూలై16(సమయజ్యోతి):**

చర్చలకు రమ్మని సవాళ్లు విసరడం..పారిపోవడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో ప్రతిపక్ష, అధికార పార్టీల నడుమ సవాళ్ల పర్వం కొనసాగుతోంది. మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపైకేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన దళిత బంధు సాధనసమితి సమావేశంలో రేవంత్ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసినప్పుడు రేవంత్ రెడ్డి లాంటి దొంగలు, లంగలు పదవుల్లోకి వస్తారని ఊహించలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.



## బనకచర్లపై భేటీలో చర్చకు రాలేదు



### అపెక్స్ కమిటీ కాదు కనక ప్రస్తావించలే కృష్ణా, గోదావరి

### జలాలపై ఉన్నతస్థాయి కమిటీ టెలమెట్రీల ఏర్పాటుకు

### ఇరు రాష్ట్రాలు అంగీకరాం సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,జూలై16(సమయజ్యోతి):**

తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపైచర్చించడానికి అధికారులు, ఇంజినీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కేంద్ర జలశక్తిశాఖ నిర్వహించిన సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఏపీ ప్రభుత్వం నుంచి గోదావరి–బనకచర్లప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ– కాదని చెప్పారు. తెలంగాణ హక్కులను కేసీఆర్ గతంలో ఏపీకి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దేప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది.ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిమాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధప్రాతిపదికన టెలిమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఏపీ ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలిమెట్రీలు ఏర్పాటుచేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ– సందర్భంగాటెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయంతీసుకున్నామని తెలిపారు.

## రాజకీయ అవకాశం దక్కని కులాలకు పదవులు

### 42శాతం రిజర్వేషన్లలో ఆయా కులాలకు పెద్దపీట

### 25వేల మంది బిసిలకు పదవులు దక్కే వరకు పోరాటం

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,జూలై16(సమయజ్యోతి):**



25వేల మంది బీసీలు ప్రజాప్రతినిధులు అయ్యేవరకు తెలంగాణ జాగృతి పోరాటం చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. 25వేల పదవుల్లో సగం మంది మ ఆడబిడ్డలకే అవకాశం దక్కుతుందని అన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఇప్పటివరకు రాజకీయ అవకాశాలు దక్కని కులాల సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. బుధవారం తన నివాసంలో యూపీఎఫ్ నాయకులు, 72కులాల ప్రతినిధులతో ఎమ్మెల్సీ కవిత సమావేశం అయ్యారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. సర్పంచులు, ఎంపీపీలుగా ఇప్పటి వరకు రాజకీయ అవకాశాలు దక్కని ఎన్నో కులాలు బీసీలలో ఉన్నాయని ఆమె గు చేశారు. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచడం ఎంత ముఖ్యమో.. రాజకీయ అవకాశా దక్కని వారికి పదవులు దక్కేలా సబ్ కోటా ఇవ్వడమూ అంతే ముఖ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అన్నారు. అది కేంద్రం పరిధిలో ఉంటుందని, రాష్ట్ర అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసి బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.

## జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా

### ప్రధాని మోడీకి కాంగ్రెస్ నేతల లేఖ

**న్యూఢిల్లీ,జూలై16(సమయజ్యోతి):**

జమ్మూ కశ్మీర్‌కు పూర్తి స్థాయి రాష్ట్ర హోదా కల్పించాలని కాంగ్రెస్ నాయకులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ లేఖ పంపించారు. ఇది హోదా పునరుద్ధరణే అవుతుందని వివరించారు. 21 నుంచి ఆరంభమమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలోనే కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి ఉంది. జమ్మూ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాసంపూర్ణ స్థాయిలో దక్కేలా చేసేందుకు తగు బిల్లు తీసుకువచ్చి, చట్టం రూపొందించాలని ఈ లేఖలో వీరిరువురు తెలిపారు. రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఖర్గే, లోక్‌సభలో విపక్ష నేతగా రాహుల్ ఉన్నారు. బుధవారం వారు పంపించిన లేఖ రాజకీయ వర్గాలలో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆర్టికల్ 370 రద్దు తరువాత జెకె స్వరూపం మారింది. కేంద్ర పాలిత ప్రాంతం అయింది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సి ఉంది. లడఖ్‌ను రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌లో చేర్చాలని కూడా ఈ లేఖలో తెలిపారు. ప్రధాని మోడీ ఈ విషయాలలో స్పందించాల్సి ఉందన్నారు. గడిచిన ఐదేళ్లుగా జమ్మూ కశ్మీర్ ప్రజలకు రాష్ట్ర హోదా లేకుండా పోయింది. అక్కడి జనం ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం స్పందించాల్సి ఉందని, జనాభిప్రాయం మేరకు ఇందుకోసం చట్టం తీసుకురావడమే ప్రధాన అంశం అవుతుందని తెలిపారు. జమ్మూకశ్మీరీల డిమాండ్‌లో నిజాయితీ ఉంది. పైగా రాష్ట్రహోదా చట్టబద్ధం. వారి రాజ్యాంగ , ప్రజాస్వామిక హక్కుగా రాష్ట్ర హోదా ఉందని తెలిపారు. గతంలో కేంద్ర పాలిత ప్రాంతాలకు రాష్ట్రాల హోదా కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. జమ్మూ కశ్మీర్ విషయంలో ఇందుకు విరుద్ధంగా జరిగిందిం. స్వాతంత్ర్య భారతదేశంలో తొలిసారిగా ఓ ప్రాంతం రాష్ట్రప్రతిపత్తిని కుదించి కేంద్ర పాలిత ప్రాంతం (యుటి) చేసేశారని విమర్శించారు. ప్రధాని మోడీ పలు సార్లు రాష్ట్ర హోదా కల్పించడం జరుగుతుందని చెప్పారని, 2024 మే 19న భువనేశ్వర్‌లో జరిగిన సభలో ఈ రాష్ట్ర హోదా కల్పిస్తామని చెప్పారని, దీనిని తాము గుర్తు చేస్తున్నామని లేఖలో తెలిపారు.



# రాష్ట్రపతి భవన్‌లో కన్నప్ప ప్రదర్శన

**న్యూఢిల్లీ,జూలై16(సమయజ్యోతి):**

మంచు విష్ణు హీరోగా తెరకెక్కిన భక్తి చిత్రం 'కన్నప్ప'. దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఈ సినిమాని ప్రత్యేకంగా ప్రదర్శించారు. సినిమా చూసిన సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అధికారులు.. విష్ణు నటనను కొనియాడారు. ఈ స్పెషల్ షోపై చిత్ర బృందం ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టింది. భక్తి కథ, సాంస్కృతిక ప్రాముఖ్యానికి దక్కిన ఈ గుర్తింపు గర్వకారణమని పేర్కొంది. శివ భక్తుడు కన్నప్ప జీవితాధారంగా రూపొందిన ఈ సినిమా జూన్ 27న బాక్సాఫీసు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. విష్ణు నటన, ఎమోషన్స్, క్లైమాక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. రుద్రగా ప్రభాస్, శివపార్వతులుగా అక్షయ్‌కుమార్‌-కాజల్, కిరాతుడిగా మోహన్‌లాల్ అలరించారు. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకుడు.

# మధ్యాహ్నం వేళల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

## ఆకస్మిక తనిఖీలు చేపడతామన్న ట్రాఫిక్ డిసిపి

**హైదరాబాద్,జూలై16(సమయజ్యోతి):**

హైదరాబాద్ లో వాహనదారులకు ట్రాఫిక్ పోలీసులు షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల విషయంలో మరింత స్పీడ్ పెంచేందుకు సిద్ధమవుతున్నారు. మధ్యాహ్నం కూడా తనిఖీలు చేసేందుకు ప్లాన్ రెడీ చేస్తున్నట్లుట్రాఫిక్ జాయింట్ సీపీ జోయెల్ డేవిస్ తెలిపారు. ఇకనుంచి ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సర్ప్రైజ్ డే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించనున్నట్లు- చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ అంటే వీకెండ్స్ నైట్ మాత్రమే చేస్తారు అనే భావనలో ప్రజలు ఉన్నారు.. ఇక నుంచి డే-టైమ్ లో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. జూన్ నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో స్కూల్ బస్ డ్రైవర్ లు మద్యం సేవించి పట్టుబడటం ఆందోళన కలిగించిందని అన్నారు. 35 మంది స్కూల్ బస్ డ్రైవర్లు పట్టపగలు డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరకడం షాక్ కి గురి చేసిందని అన్నారు. బస్, వ్యాన్, ఆటో డ్రైవర్లు ఉదయం వేళలో మద్యం సేవించి వాహనాలు నడుపుతునట్లు- గుర్తించినట్లు చెప్పారు. ఉదయం వేళల్లో స్కూల్ బస్ డ్రైవర్లు, ఇతర వ్యాన్, ఆటో డ్రైవర్లు మద్యం సేవించి నడపటం వలన ప్రమాదాలు పెరుగుతున్నాయని.. ఇకనుంచి అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రుల్లోనే కాదు.. ఉదయం కూడా కొన్ని ఏరియాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలని భావించినట్లు చెప్పారు. మైనర్ లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ చెప్పారు.మొత్తం 4500 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసినట్లు-.. 2800 వాహనాల వెహికల్ రిజిస్ట్రేషన్ క్యాన్సిల్ చేసేందుకు ట్రాన్స్ పోర్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు-చెప్పారు.

# కదులుతున్న బస్సులో ప్రసవం

## పుట్టిన బిడ్డను విసరి పడేసిన యువతి

## డ్రైవర్ ఫిర్యాదుతో పోలీసుల అరెస్ట్

**ముంబయి,జూలై16(సమయజ్యోతి):**

కదులుతున్న బస్సులో ఓ యువతి ప్రసవించింది. అనంతరం పసికందును బస్సు కిటికీలో నుంచి బయటకు విసిరేయడంతో బాబు చనిపోయాడు. ఈ సంఘటన మహారాష్ట్రలోని పర్భాణీ ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రితిక దీరీ అనే యువతి, అల్తాఫ్ షేక్‌తో కలిసి పూణే నుంచి పర్భాణీకి వెళ్తోంది. సంత్ ప్రయాగ్ ట్రావెల్స్‌లో స్లీపర్ కోచ్‌లో ఇద్దరు ప్రయాణిస్తున్నారు. పెత్రి-సెలూ రహదారిపై రాగానే రితికకు పురటి నొప్పులు రావడంతో పండంటి మగ బిడ్డకు జన్మనించింది. వెంటనే బాబును గుడ్డలో మూటకట్టి బస్సులో కిటికీలో నుంచి షేక్ బయటపడేశాడు. డ్రైవర్ గమనించి కిటికీలో నుంచి వస్తువు బయటపడడంతో బస్సును నిలిపివేశాడు. డ్రైవర్‌ను వారిని ప్రశ్నించగా తన భార్య రితిక వాంతులు చేసుకోవడంతో గుడ్డతో సహా బయటపడేశానని వివరణ ఇచ్చాడు. డ్రైవర్‌కు అనుమానం రావడంతో రోడ్డు వెంట పరిశీలించగా పసికందు దేహం కనిపించింది. వెంటనే డ్రైవర్ 112కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు అక్కడికి చేరుకొని ఇద్దరు అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. ఇద్దరు భార్యభర్తలమని సమాధానం చెప్పారు. దంపతులమని చెప్పడానికి సరైన ఆధారాలు వారి వద్ద లేవు. ఏడాదిన్నర నుంచి పుణేలో కలిసి ఉంటు-న్నామని పోలీసులకు ఇద్దరు వివరణ ఇచ్చారు. యువతిని ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బిఎన్ఎస్ సెక్షన్ల కింద 94(3)(5) కింద కేసు నమోదు చేసి పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. పసికందు మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

# మిత్రమా..నేను రాజ్యసభ సభ్యుడినయ్యా

## రజనీకాంత్‌ను కలిసి ఆనందం పంచుకున్న కమల్

**చెన్నై,జూలై16(సమయజ్యోతి):**

తమిళ సినీ దిగ్గజాలు కమల్ హాసన్, రజనీకాంత్ ఒకేచోట కలుసుకున్నారు. దిగ్గజనటుడు కమల్ హాసన్ రాజ్యసభ ఎంపీగా ఎన్ని-కై-న సందర్భంగా ఈ శుభవార్తను తన స్నేహితుడితో పంచుకోవడానికి రజనీకాంత్ నివాసానికి వెళ్లారు. ఈ విషయాన్ని కమలే స్వయంగా ఎక్స్ వేదికగా ప్రకటించారు. నా స్నేహితుడు రజనీకాంత్‌కు రాజ్యసభ ఎంపీగా నా కొత్త ప్రయాణం గురించి తెలియ జేశాను. ఎంతో సంతోషంగా ఉంది' అని కమల్ హాసన్ ఎక్స్ వేదికగా రాసుకోచ్చాడు. దీనితో పాటు- ఫోటోలను పంచుకున్నాడు. ఈ ఫోటోలలో కమల్ హాసన్ తన రాజ్యసభ ఎంపీ ఆర్డర్‌ను రజనీకాంత్‌కు చూపిస్తూ ఉండగా, మరొక ఫోటోలో వారిద్దరూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. కాగా ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరల్‌గా మారాయి. మక్కల్ నీది మైయం పార్టీ అధినేత కమల్ హాసన్, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీకి మద్దతుగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల ఒప్పందం ప్రకారం కమల్‌హాసన్‌ని రాజ్యసభకు నామినేట్ చేయడంతో పాటు- ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది డీఎంకే. సినిమాల విషయానికొస్తే, కమల్ హాసన్‌ఇటీ-వలే మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన థగ్ లైఫ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. రజనీకాంత్ విషయానికొస్తే లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో కూలీ సినిమా చేస్తుండగా ఈ చిత్రం ఆగస్టు 14న విడుదల కానుంది. అలాగే నెల్సన్ దర్శకత్వంలో జైలర్ 2 సినిమా చేస్తున్నాడు.

# ఢిల్లీలో రెండోరోజు బిజీగా సిఎం చంద్రబాబు

## -ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ-సాస్కి పథకం కింద అదనంగా 10వేల కోట్లు అభ్యర్థన

## -అమరావతిలో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు-కేంద్రమంత్రి మన్సూఖ్ మాండవీయకు వినతి

**న్యూఢిల్లీ,జూలై16(సమయజ్యోతి):**



రెండు రోజులుగా ఢిల్లీలో ఉన్న సిఎం చంద్రబాబు కేంద్రమంత్రులను కలుస్తున్నారు. ఈ క్రమంలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడులకు అందించే ఆర్థిక సాయం పథకం సాస్కి కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్ర ప్రదేశ్‌కు అదనంగా రూ. 10,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. బుధవారం రెండో రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సహాయం కోరుతూ వినతిపత్రం అందించారు. 16వ ఆర్థిక సంఘానికి రెవెన్యూ లోటును భర్తీ చేయాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం ఇచ్చిన వినతిని అంగీకరించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. విభజన కారణంగా రాష్ట్రం ఇప్పటికీ ఆర్థిక వనరుల లోటును ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి వివరించారు. అమరావతి నిర్మాణానికి మొత్తం రూ.79,280 కోట్ల నిధులు అవసరం కాగా, ప్రస్తుతం రూ.44,351 కోట్ల విలువైన పనులు ప్రారంభించామని నిర్మలా సీతారామన్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే రూ.26,000 కోట్ల నిధులు సమీకరించనట్టు-వెల్లడించారు. రాజధాని నిర్మాణానికి ఇంకా నిధుల అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రికి వివరించారు. అమరావతికి రెండో విడతగా ఇచ్చే నిధులను గ్రాంటు రూపంలో ఇవ్వాలని కోరారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్న కేంద్రానికి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. సిఎం వెంట రామ్మోహన్ నాయుడుతో పాటు పలువురు ఎంపిలు, మంత్రులు ఉన్నారు. ఉదయం కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో భేటీ అయ్యారు. అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మింటన్ శిక్షణా కేంద్రం ఏర్పాటుకు సహకారం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం చేపట్టాల్సిన ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర మంత్రితో సీఎం చర్చించారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణా హబ్ ఏర్పాటు- చేసేందుకు అవకాశం ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కృష్ణానదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు- చేసేందుకు విస్తృత అవకాశాలు న్నాయని భేటీలో సీఎం వివరించారు. క్రీడలకు సంబంధించి వివిధ మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి ప్రాజెక్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రతిపాదనల్ని మంత్రిత్వశాఖకు పంపినట్టు సీఎం కేంద్రమంత్రికి తెలిపారు. నాగార్జునా యూనివర్సిటీ, కాకినాడలలో నేషనల్ సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్టు- వెల్లడించారు. తిరుపతి, రాజ మహేంద్రవరం, కాకినాడ, నరసరావు పేటలలో ఖేలో ఇండియా కింద మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి రూ. 27 కోట్లు-, గుంటూరు బీఆర్ స్టేడియంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు-కు రూ.170 కోట్లు-, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో క్రీడల అభివృద్ధికి రూ.341 కోట్లు- మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. జిల్లాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు అదనంగా ఖేలో ఇండియా కేంద్రాలు మంజూరు చేయాలని అన్నారు. రాయలసీమలోని తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా శిక్షణా కేంద్రం ఏర్పాటు-ను పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. 2024-29 స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ఏపీలో స్పోర్ట్స్ ఎకో సిస్టం అభివృద్ధికి చర్యలు చేపట్టినట్టు- సీఎం వెల్లడించారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ 2025ను ఏపీలో నిర్వహించేందుకు అవకాశం ఇవ్వడంపై కేంద్ర మంత్రి మాండవీయకు ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియచేశారు. విజయవాడ, విశాఖ తదితర నగరాల్లో అత్యుత్తమ క్రీడా వేదికలపై వీటిని నిర్వహిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఖేలో ఇండియా మార్షల్ ఆర్ట్స్ గేమ్స్ నిర్వహణకు రూ.25 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.



# కలిసి వచ్చిన..కాంగ్రెస్ కార్యాలయంగా షబ్బీర్ ఆలీ నివాసం.. 45 వసంతాల సంబరాలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి కామారెడ్డి బ్యూరో**

కామారెడ్డి పట్టణం షబ్బీర్ అలీ నివాసాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంగా ఒక ఏర్పాటు చేసి 45 వసంతాలు పూర్తయిన సందర్భంగా కార్యాలయంలో ఫోటో గ్యాలరీ రూపొందించిన సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఇన్చార్జి మంత్రిగా విచ్చేసిన సీతక్కతో కలిసి, కేక్ కట్ చేసి, బాణాసంచాలు కాల్చారు. అనంతరం షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. మా తండ్రి మహమ్మద్ మాసూమ్ 1980లో కామారెడ్డి గ్రామ పంచాయతీ సభ్యుడుగా ఉన్నప్పుడు మా నివాసంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేశారు. కామారెడ్డి జిల్లా ఏర్పడిన తర్వాత దీనినే జిల్లా కార్యాలయంగా ఏర్పాటు చేశాను. ఈ కార్యాలయంలో దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రులు కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, మధ్యప్రదేశ్ సీఎం దిగ్విజయ్ సింగ్, సిద్ధరామయ్య,రోశయ్య, రేవంత్ రెడ్డి, గులాం నబీ ఆజాద్, అశోక్ కుమార్ చౌహాన్, సుశీల్ కుమార్ షిండే, శివ శంకర్ గవర్నర్ 1980 తర్వాత నియమితులైన పిసిసి అధ్యక్షులు అందరూ మరియు ఏఐసిసి నాయకులు, కేంద్ర మంత్రులు వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ మహామహులు అందరూ ఈ కార్యాలయంలో సమావేశాలు ఏర్పాటు చేయడం విశేషం అన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ కార్యాలయంలో గత 35 సంవత్సరాల నుండి సేవలందిస్తున్న కార్యాలయ కార్యదర్శి లక్కపతిని గంగాధర్ తోపాటు సహాయ సిబ్బంది మల్లయ్య, రజాక్ లకు మా చేతుల ద్వారా సన్మానం చేయడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యాలయంలోని ఫోటో గ్యాలరీ చూస్తుంటే ఎంతో ఆనందం అనిపించింది అన్నారు. ఈ కార్యాలయం మాకెంతో కలిసి వచ్చిందని రేవంత్ రెడ్డి ఎన్నికలు రాగానే ఫలితాలు రాకముందు ఇక్కడినుండే మా ప్రభుత్వం ఏర్పడుతుంది డిసెంబర్ 9వ



తారీఖు నాడు ప్రమాణస్వీకారం మహొత్సవానికి ప్రజలందరూ రావాలని ప్రకటించడం జరిగిందన్నారు. ఇదే కార్యాలయం నుండి బీసీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ చేసి ఎన్నికల హామీగా ప్రకటించి ఈ రోజు అమలు చేయడం జరిగిందన్నారుఇది కాంగ్రెస్ పార్టీకి, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మాకు కలిసి వచ్చిన కార్యాలయం అన్నారు. ఇంచార్జ్ మంత్రిగా మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చిన సీతక్క ను కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సన్మానించారు.



# పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా


**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

మెప్మా ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం పరిధిలోని మారుపాక వద్ద సర్వే నంబర్ 339 లో ఉన్న ఎకరం ప్రభుత్వ భూమిని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలం హద్దులు సిద్ధం చేయాలని, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు పెట్రోల్ బంక్ నిర్మాణ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, డీటీసీపీఓ అన్సార్, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ అధికారులు, డిపిఓ పాల్గొన్నారు.



# నేడు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి కనువిప్పు కార్యక్రమం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**



ఇటీవల బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి గల్ఫ్ లో చనిపోయిన ఏ ఒక్క కార్మికుడికి కూడ 5 లక్షల పరిహారం అందించలేదని మీడియా ముందు చెప్పడం జరిగింది. కావున కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన గల్ఫ్ కార్మికుల మృతుల కుటుంబాలను హాజరుపరిచి ప్రశాంత్ రెడ్డికి కనువిప్పు కలిగించే కార్యక్రమం గురువారం ఉదయం 10:00 గంటలకు వేల్పూర్ మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లుగా బాల్కొండ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కావున బాల్కొండ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేల్పూర్ మండల కేంద్రానికి తరలి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ జూలై 16 బజార్ హత్నూర్**

నూతనంగా మంత్రి వర్గ విస్తరణలో మంత్రిగా ప్రమాణం చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని బుధ వారం నాడు హైదరాబాద్ లో ఆయన క్యాంపు కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు సమస్యల గురించి తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు మాజీ ఎంపీపీలు తుల శ్రీనివాస్, ప్రీతం రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గవ్వల సాయి చైతన్య, యువ నాయకులు అభిలాష్, అజయ్ తదితరులు ఉన్నారు



# లయన్స్ క్లబ్.. నూతన ఎస్సైకి సన్మానం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

లయన్స్ క్లబ్ ఆఫ్ బాల్కొండ ఫోర్ట్ వారు,బాల్కొండ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై కె.శైలందర్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా మెమెంటో తో సత్కరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో సి.ఐ, ఎస్.ఐ లతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ కళ్యాణ్ రాజేందర్, సెక్రెటరీ బోజన్న, ట్రేసరర్ భూస శ్రీనివాస్ సభ్యులు తౌటు గంగాధర్, భూస రత్నాకర్, ద్యావతి పోశెట్టి, లింగాగౌడ్, సుంకరి శ్రీనివాస్, భాస్కర్ పాల్గొన్నారు.



# జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు

## : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు త్వరలో గ్యాస్ కనెక్షన్లు అందుబాటులోకి రానున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. వేములవాడ అర్బన్ మండలం మారుపాక గ్రామంలోని అంగన్వాడి, ప్రీప్రైమరీ, ప్రైమరీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించి శుభ్రం చేయించాలని పంచాయత్ సెక్రటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య చాలా తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. బడి బాట కార్యక్రమంలో ఏమి చేశారని ప్రశ్నించారు. ప్రైమరీ స్కూల్లోని తరగతి గదిలో విద్యార్థుల బెంచీలు సరైన క్రమంలో ఏర్పాటు చేసి వారికి వీలైనంత సువిశాల గదిని కేటాయించాలని, రంగులు వేయించాలని సూచించారు.

**ఉపాధి హామీ కింద ప్రహరీ గోడ నిర్మించాలి**

ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డెస్క్ బెంచీలు లేకపోవడం గమనించి వెంటనే ఇతర పాఠశాలల్లో అధికంగా ఉన్న వాటిని ఇక్కడికి వెంటనే తెప్పించి, ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలకు సరైన ప్రహరీ ఉపాధి హామీ కింద నిర్మించాలని అధికారులను ఆదేశించారు.

**సైన్స్, సోషల్, మ్యాథ్స్ పాఠాలు బోధన**

విద్యాలయంలోని 8,9,10 విద్యార్థులకు సైన్స్, సోషల్ మ్యాథ్స్ పాఠాలు బోధించారు. విద్యార్థులను ప్రశ్నలడిగి సమాధానాలు రాబట్టారు విద్యార్థులకు సరైన విధంగా విద్యాబోధన చేయవలసిందిగా ఉపాధ్యాయులకు ఆదేశించారు.

**లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలి**

అంగన్వాడీ కేంద్రంలోని పిల్లల బరువును చెక్ చేశారు. పాఠశాల పరిసరాలు మొత్తం కలియతిరిగి పరిశుభ్రంగా లేకపోవడం




గమనించి వెంటనే శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. అంగన్వాడి భవనం వాటర్ లీకేజీ లేకుండా వెంటనే బాగు చేయించాలని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వంటగదిని ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు.

# గల్ఫ్ బాధిత కుటుంబాల పట్ల ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డీ అసత్య ఆరోపణలు.. కనువిప్పు కలిగిస్తాం

## డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం పై అబద్ధపు మాటలు మాట్లాడుతూ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయనకు కనువిప్పు అయ్యేలా, ప్రత్యక్షంగా అర్థమయ్యేలా చెప్పడానికి గురువారం ఉదయం 10:00 గంటలకు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న తెరాస ప్రభుత్వంలో ప్రశాంత్ రెడ్డి, గల్ఫ్ బాధితుల పట్ల అండగా నిలబడకుండా, గల్ఫ్ బాధితుల బాధను చూసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గల్ఫ్ ఎన్ ఆర్ ఐ సెల్ ను ఏర్పాటు చేసి, ఏదైనా కారణాల వల్ల గల్ఫ్ లో మరణించిన కుటుంబాలను ఆదుకుంటుంటే ఇవేవి తెలియనట్టు కేవలం రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లాలనే దురాలోచనతో ప్రశాంత్ రెడ్డి తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రశాంత్ రెడ్డికి వాస్తవాలు చూపించి, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పథకాలపై చర్చించడానికి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నేను మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ ఇంచార్జి సునీల్ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, గురువారం వేల్పూరు గ్రామానికి వస్తున్నాం. కావున ప్రశాంత్ రెడ్డి నీకు ఏమైనా నీతి ఉంటే, వేల్పూరుకు రా, గల్ఫ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా అండగా నిలుస్తుందో చూపిస్తాము. కావున జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న వచ్చి ప్రశాంత్ చెప్పున్న మాటల్లో వాస్తవం ఎంత ఉందో గ్రహించగలరని, అదేవిధంగా తెరాస నాయకులు వచ్చి, మీ నాయకుడు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తెలుసుకుని మీరైనా ఆయనకు బుద్ధి వచ్చేలా చెప్పాలని పిలుపునిస్తున్నాము.



# టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో అందరూ భాగస్వాములు కావాలి

## సమిష్టి కృషితోనే క్షయ వ్యాధి నిర్మూలన సాధ్యం - తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

## టీ.బి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్**

క్షయ వ్యాధి రహిత దేశంగా భారత్ ను తీర్చిదిద్దాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలంగాణా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పిలుపునిచ్చారు. నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంపై రాష్ట్ర గవర్నర్ బుధవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ, సమిష్టి కృషితోనే సమగ్ర ప్రగతి కల సాకారం అవుతుందని, ఈ దిశగా ప్రభుత్వ యంత్రాంగం అధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు అన్ని వర్గాల వారు తోడ్పాటుగా నిలువాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరు తమకంటూ ఏదైనా ప్రతిభను కలిగి ఉంటారని, దానిని సమాజ ప్రగతి కోసం వినియోగించాలని, దీనిని ప్రతి పౌరుడు బాధ్యతగా భావించాలని అన్నారు. సామాజిక, సాహితీ, సేవా, క్రీడా తదితర అన్ని రంగాలలో ప్రాతినిధ్యం వహిస్తున్న వారు, తమతమ రంగాల ద్వారా ఆయా మాధ్యమాలను ఉపయోగిస్తూ క్షయ వ్యాధి నిర్మూలన కోసం కృషి చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన జిల్లాకు చెందిన మలావత్ పూర్ణ, గుగులోత్ సౌమ్యలను టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ కు తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ లుగా వ్యవహరించాలని గవర్నర్ కోరారు. కవులు, రచయితలు తమ రచనల ద్వారా, కళాకారులు ప్రదర్శనల ద్వారా ప్రజలను టీ.బీ నిర్మూలన దిశగా చైతన్యపర్చాలని పిలుపునిచ్చారు. జిల్లా యంత్రాంగం, రెడ్




క్రాస్ సొసైటీ చక్కటి సమన్వయం ఏర్పర్చుకుని, పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. టీబీ వ్యాధి నిర్మూలనకు స్క్రీనింగ్ క్యాంపులను విస్తృతంగా నిర్వహించి టీబీ కేసులను గుర్తించాలన్నారు. టీబీ నిర్మూలనకై చేపడుతున్న కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన పేషెంట్లకు దాతల ద్వారా పోషక ఆహార కిట్లను అందించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో స్థితిగతులు, భౌగోళిక స్వరూపం, ప్రాముఖ్యతల గురించి ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ దృష్టికి తెచ్చారు. క్షయ వ్యాధి నిర్మూలన చర్యలలో భాగంగా హై రిస్క్ గ్రూప్ లో ఉన్న వారందరికీ స్క్రీనింగ్, ఎక్స్ రే చేయిస్తున్నామని, టీ.బీ లక్షణాలు ఉన్నవారికి తెమడ పరీక్షలు నిర్వహించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. విరివిగా ఎక్స్ రే పరీక్షల నిర్వహణ కోసం అవసరమైన యంత్రాలను కొనుగోలు చేసేందుకు ప్రత్యేకంగా నిధులు సమకూర్చడం జరిగిందన్నారు. స్వచ్ఛంధ సంస్థలు, దాతల సహకారంతో టీ.బీ పేషంట్లకు పోషకాహార కిట్లను అందిస్తున్నామని అన్నారు. టీ.బీ ముక్త్ భారత్ అభియాన్ లో అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేస్తూ, లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేస్తున్నామని తెలిపారు. క్షయ నిర్మూలన కోసం విశేషంగా చేసిన కృషి వల్ల 2022-23 సంవత్సరానికి గాను జిల్లాకు గోల్డ్ మెడల్ దక్కిందని అన్నారు. తలసేమియా బాధితులకు అవసరమైన బ్లడ్ యూనిట్లను రెడ్ క్రాస్ ద్వారా సమకూరుస్తున్నామని, వృద్ధుల కోసం రెడ్ క్రాస్, జిల్లా యంత్రాంగంల సంయుక్త ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యధిక సభ్యత్వాలు, విస్తృత సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణను గుర్తిస్తూ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీకి ఇప్పటికే అనేక జాతీయ, రాష్ట్ర స్థాయి అవార్డులు వరించాయని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను గవర్నర్ అభినందించారు. ఇదే స్ఫూర్తితో పని చేస్తూ, క్షయ నివారణలో నిజామాబాద్ జిల్లాను ఆదర్శంగా నిలుపాలని సూచించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ, పైడి రాకేశ్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

GST NO: 36ACPPF9587L2ZM TELTEL/2013/5332

సమయజ్యోతి
ప్రతీ అక్షరం - ప్రజలకోసం

# సంపాదకీయం

## చంద్రబాబుకు తలొగ్గుతున్న కేంద్రం !

దొడ్డి దారిన దోపిడీచేయాలి. ఏదో రకంగా డబ్బులు వెనకేసుకోవడం రాజకీయ నాయకులకు అలవాటుగా మారింది. ముఖ్యంగా రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల పాలకులు అడ్డగోలు దోపిడీకి పాల్పడుతున్నా.. కేంద్రం చోద్యం చూస్తోంది. ఎన్‌డిఎలో భాగస్వామిగా ఉన్న చంద్రబాబుకు ఇప్పుడు బిజెపి వంతపాడుతోంది. ఆయన తానా అంటే..కేంద్రం తందానా అంటోంది. కారణం..బాబు ఎంపిల మద్దతుతో ఎన్డిఎ ప్రభుత్వం కొనసాగడమే. చాపకింద నీరులా చంద్రబాబు కూడా తనకు అనుకూలంగా ఉన్న పనులను మెల్లగా కానిచ్చే స్తున్నారు. మోడీ, అమిత్ షాలు కూడా బాబు పురమాయిస్తున్న పనులకు తలూపుతున్నారు. విశాఖ ఉక్కుకు నిధులు కేటాయించారు. పోలవరంకు నిధులు ఇచ్చారు. అమరావతికి నిధులు మంజూరు చేశారు. విశాఖలో యోగా డేను పెట్టి ప్రధానిని రప్పించారు. కేంద్రమంత్రులు ఎపికి వచ్చి వాలుతున్నారు. బాబుతో సంప్రదిం పులు చేస్తున్నారు. అశోకగజపతిని గవర్నర్‌ను చేశారు. ఇందులో కొన్ని రాష్ట్ర ప్రయోజనాలకు ఉద్దేశించి నవే. అమరావతిలో ఇప్పటికే 35వేల ఎకరాలు సేకరించినా, అది సరిపోదంటూ..మరింత భూమికి బాబు ఎసరు పెట్టారు. మరో 40వేల ఎకరాల కోసం ప్రయత్నాలు మొదలు పెట్టారు. విభజన తరవాత తొలి ఐదేళ్ల కాలంలో అమరావతిని పూర్తి చేయలేదు. పోలవరంను పట్టాలకెక్కించలేదు. పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయలేదు. ఇప్పటికీ వారు కూడు,గూడు కోసం అల్లాడుతున్నా పట్టించుకోవడం లేదు. పోలవరం ఇప్పటికీ పూర్తి కాలేదు. ఎపిలో కలుపుకున్న ఐదు మండలాల సంగతి మాట్లాడడం లేదు. భద్రాచలం ఇవోపై దాడి చేసినా కిమ్మనడం లేదు. పోలవరం ఇంకా పూర్తికాకముందే పోలవరం-బనకచర్ల లింకు ప్రాజెక్టుపై చంద్రబాబు హడావిడి చేస్తుండడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. నీటి సమస్యలపై ఏనాడూ చర్చలకు పిలవని కేంద్రం చంద్రబాబు చెప్పగానే బనకచర్లపై మాట్లాడుకుందాం రా.. అంటూ తెలంగాణ సిఎంకు కూడా కబురు పెట్టారు. అసలు నీటి సమస్యలు పక్కకు పోయాయి. కొత్తగా బనకచర్లపై కేంద్రం కూడా గంగిరెద్దులా తలూపుతోంది. అసలు ఈ ప్రాజెక్టు సాధ్యమా కాదా అన్న కోణంలో ఎవ్వరూ ఆలోచించడం లేదు. ఆలోచిస్తే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అని బిజెపి నేతలు భయంతో ఉన్నారు. తెలంగాణ ప్రాజెక్టులపై మాత్రం మాట్లాడడం లేదు. కాళేశ్వరం అక్రమాలపై మాట్లాడిన వారు చర్యలు తీసుకోవడం లేదు. అసలు చంద్రబాబు చేస్తున్న హడావిడి అంతా చూస్తుంటే బనకచర్ల మరో కాళేశ్వరంగా మారడం ఖాయమని చెప్పవచ్చు. కేవలం డబ్బుల కోసమే ఈ ప్రాజెక్టుపై తెగ ప్రచారం చేస్తున్నారని చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల అప్పులపాలైన ఏపీ సర్కారు, బనకచర్ల కోసం మరో రూ. 82వేల కోట్ల అప్పు చేసేందుకు ఎందుకు తెగిస్తోందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు అక్కడ వరద జలాలే లేవని కేంద్ర సంస్థలు చెబుతున్నా.. ఈ ప్రాజెక్ట్ మరో కాళేశ్వరంలా మారి, ఏపీ పాలిట తెల్ల ఏనుగు అవుతుందని అక్కడి ఇరిగేషన్ నిపుణులు, మేధావులు హెచ్చరిస్తున్నా చందరబాబు మాత్రం ఎక్కిడికి వెళ్లినా బనకచర్ల అంటూ తీవ్రంగా ప్రచారం చేస్తున్నారు. మిగులు జలాలు అంటూ పలవరిస్తున్నారు. దీని వెనుక అసలు కారణం వేరే ఉందనే వాదన వినిపిస్తున్నది. గతంలో తెలంగాణలో కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి లాంటి కీలక ప్రాజెక్టులతో పాటు అటు- ఏపీలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటి భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు చేపట్టి లక్షల కోట్లు సంపాదించిన ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే.. ఇప్పుడు ఈ బనకచర్ల ప్రాజెక్టునూ చేపట్టేందుకు ముందుకు వచ్చినట్లు తెలిసింది. అవసరమైతే తెలంగాణ ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని ఆ కాంట్రాక్ట్ సంస్థ ఆఫర్ ఇచ్చినట్లు అక్కడి అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మొత్తమ్మీద 40,500 ఎకరాల వ్యవసాయ భూములు, 17 వేల ఎకరాల అటవీ భూములు సేకరించి, 18 గ్రామాలను ముంచి, 10 లిఫ్టులు పెట్టి, నెలనెలా కరెంట్‌కు వేల కోట్లు- ఖర్చు పెడ్తూ 575 కిలోమీటర్లకు గోదావరి నీళ్లు ఎత్తిపోయడం అసాధ్యమని వేరుగా చెప్పనక్కరలేదు. ఎందుకంటే కాళేశ్వరంలో ఇలాగే జరిగింది. మహాద్భుత కట్టడంగా ఆనాడు కెసిఆర్ ప్రచారం చేసి లక్షకోట్లు తగలేశారు. గోడకేసిన సున్నంలా చేశారు. కేవలం తమవారి, తన పొలాలు పారించుకునేలా కాళేశ్వరం డిజైన్ చేసుకున్నారు. ఈ విమర్శలపై ఆరోపణలు వచ్చినా పెద్దగా విచారణ సాగడం లేదు. కాళేశ్వరంలో ఎవరు ఎంత తిన్నారో కానీ అధికారులు మాత్రం కోట్లకు పడగ లెత్తారు. ఇందులో భాగస్వాములు అయిన అధికారులు ఎసిబికి చిక్కి కేసులు ఎదుర్కొంటున్నారు. ఊచలు లెక్క పెడుతున్నారు. ఇకపోతే బనకచర్ల పేరుతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి, శ్రీశైలం నుంచి కృష్ణా నీటిని మళ్లించే ఎత్తుగడ కూడా ఇందులో దాగివుందని స్పష్టమవుతున్నది. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టులో కెసిఆర్ అవలంబించిన విధానాలనే బనకచర్ల ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ఫాలో అవుతున్నారని అనిపిస్తోంది. 10 లిఫ్టులు, 38 కిలోమీటర్ల పొడవైన సొరంగాల ద్వారా 575 కిలోమీటర్ల దూరంలో ఉన్న బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు గోదావరి నీళ్లను తరలించేలా పీబీ లింక్ ప్రాజెక్టును రూ.82 వేల కోట్లతో నిర్మించాలని ఏపీ నిర్ణయించింది. ఇది అంచనా మాత్రమే. ప్రాజెక్టు పూర్తయ్యే సరికి మొత్తం ఖర్చు రూ.లక్ష కోట్లు- దాటనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు నీళ్లను తరలించే సెగ్మెంట్ పనులకు టెండర్లను పిలిచేందుకు ఏపీ సర్కారు రెడీ అవుతోంది. పనిలో పనిగా సెగ్మెంట్ పనులను సైతం సమాంతరంగా చేసే అంశంపైనా కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో కీలక పనులు దక్కించుకున్న ఓ బడా కాంట్రాక్ట్ సంస్థే బనకచర్ల మెయిన్ వర్క్స్ చేపట్టేందుకు ముందుకు వచ్చి నట్లు తెలిసింది.దాదాపు రూ.50 వేల కోట్ల పనులను అప్పనంగా పంచే ప్రయత్నాలు జరుగుతున్నాయనే చర్చ ఏపీ అధికార, రాజకీయ, మేధావి వర్గాల్లో జరుగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టులో దాదాపు 56 సబ్ కాంట్రాక్ట్ పనులను ఆనాటి బీఆర్ఎస్ సర్కారు ఇచ్చిందని కాళేశ్వరం కమిషన్ విచారణలో ఇప్పటికే తేలింది.

# ముఖం చాటేసిన వర్షాలు

### -నైరుతి కానరాక రైతుల్లో ఆందోళన-వేసిన పంటలు దక్కుతాయా లేదా అన్న భయం

**వరంగల్,జూలై16(సమయజ్యోతి):** అనేక జిల్లాల్లో వర్షాలు రైతులను ఊరించి ఉసూరుమనిపించాయి. వానా కాలం సీజన్ ప్రారంభమై 45 రోజులు దాటు తున్నా, సరైన వానలు కురవక పోవడంతో వేసిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. మే నెల రెండో వారంలో కురిసిన వర్షాలతో అన్నదాతలు సంతోషపడ్డారు. కొందరు పత్తి విత్తనాలు నాటుకోగా, మరికొందరు వరి నారుమడులు దున్నుకున్నారు. ఇంకొందరు నేరుగా వడ్లు చల్లుకున్నారు. ఆ తర్వాత అడపాదడపా వర్షాలు తప్ప వానలు జోరందుకోవడం లేదు. దీంతో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు లోటు- వర్షపాతమే నమోదైంది. వెదజల్లుడు పద్ధతిలో వేసిన వరి పొలాలతో పాటు, నారుమడులు, పత్తి మొక్కలు ఎండే పరిస్థితి వచ్చింది. వాటిని కాపాడుకునేందుకు అన్నదాతలు కష్టాలు పడుతున్నారు. బావి, బోర్లున్న రైతులు నీటి తడులు కట్టుకుంటుండగా, పూర్తిగా వర్షాధారంపైనే పంటలు వేసిన రైతులు మాత్రం చినుకు పడకపోతుందా అని ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. అనేక మండలాల్లో లోటు వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే తక్కువగా వర్షాలు పడ్డాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొంత భిన్నమైన పరిస్థితి ఉంది. 23 మండలాలకు గాను 11 మండలాల్లో లోటు- వర్షపాతం నమోదైంది. నాలుగు మండలాల్లో సాధారణం కంటే ఎక్కువగా



వర్షాలు పడగా, మిగిలిన 8 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. పినపాకలో 46.8 శాతం, కరకగూడెంలో 46.5 శాతం, దుమ్ముగూడెంలో 42.7, మణుగూరులో 34.7 శాతం లోటు- వర్షపాతం నమోదైంది. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా నారుమడులు ఎండిపోతున్న విషయాన్ని బాధిత రైతులు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. దీంతో నాలుగు రోజుల కింద సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని విడుదల చేశారు. రెండ్రోజుల కింద పాలేరు రిజర్వాయర్ నుంచి సాగర్ నీటిని విడుదల చేశారు. నాలుగైదు రోజుల్లో ఆయకట్టు- మండలాల పరిధిలో ఈ ప్రాజెక్టుల ద్వారా విడుదల చేసిన నీరు పంటలకు ఉపయోగపడే అవకాశం ఉంది. ఆయకట్టు- లేని మండ లాల్లో మాత్రం పూర్తిగా వర్షాలపైనే ఆధారపడి ఉండడంతో వానలు ముమ్మరంగా కురిస్తే తప్ప పంటలను దక్కించుకునే పరిస్థితి లేదు. సరైన వర్షాలు లేక మొలిచిన పత్తి మొక్కలు వాడి పోతున్నాయి.. మొదట వేసిన విత్తనాలు మొలవకపోవడంతో రెండోసారి వేయాల్సి వచ్చింది. వాన వస్తేనే పెట్టిన పెట్టుబడులైనా వస్తాయని ఆశ పడుతున్నారు. జులై నెల సగం గడిచినా ఆశించిన మేర వర్షాలు పడకపోవడంతో నారు ముదిరిపోతోంది. మరో వారం రోజుల్లో వర్షాలు పడకపోతే నారు పనికి రాకుండా పోతుంది. లక్షలాది మంది రైతుల పరిస్థితి ఇదే విధంగా ఉంది. వానాకాలం ప్రారంభమై నెలన్నర గడిచినా కనీస వర్షపాతం నమోదు కాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన మొదలైంది. లోటు వర్షపాతం నమోదు కావడం కలవర పెడుతోంది. ప్రస్తుత సీజన్‌లో లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ అధికారులు అంచనా వేయగా జులై రెండో వారం గడిచినా 20 శాతం పంటలు కూడా సాగులోకి రాలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో వరి 3.6 లక్షల ఎకరాల్లో సాగు జరుగుతుందని అంచనా వేస్తే ప్రస్తుతం 30 వేల ఎకరాలలోపే సాగవుతుంది. 1.20 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా వేయగా 60 వేల ఎకరాల్లో మాత్రమే గింజలు విత్తారు. మొక్కజొన్న 30 వేల ఎకరాల్లో అంచనా వేయగా 15 వేలు, కందులు 10 వేల ఎకరాల అంచనాల్లో 3 వేల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు. జిల్లాలో జులై రెండో వారం నాటికి 183.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా ఇప్పటి వరకు 155.9 మిల్లీ మీటర్ల వర్షం మాత్రమే కురిసింది. సాధారణ వర్షపాతంలో 27.3 లోటు- వర్షపాతం నమోదైంది.

# తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులపై విద్యార్థుల ఆత్మహత్యల పెరుగుదల గర్జనకు దారితీసింది

మిషన్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ ప్రతిపాదించింది. అలాగే, బాలికల భద్రతకు సంబంధించి విద్యాసంస్థలు, హాస్టళ్లను %షాంఇజు% టీమ్స్ పర్యవేక్షించాలని, హేరిస్మెంట్ నివారణ చర్యలు తీసుకోవాలని కోరింది.సామాజిక, ఆర్థికంగా పిరికిపడిన పిల్లలపై మానసిక ఒత్తిడి మరింత ఎక్కువగా ఉందని బిహెచ్ఎస్ఎస్ హెచ్చరించింది. సోషల్ మీడియా ప్రభావం, చదువులో ఒత్తిడి, కుటుంబ మద్దతు లేకపోవడం వల్ల విద్యార్థులు మానసిక సమస్యలలో పడిపోతున్నారని తెలిపింది. ఉపాధ్యాయులు విద్యార్థులను శిక్షించడం కాకుండా దయ చూపి, వారి సమస్యల మూలాలను అర్థం చేసుకోవాల్సిందని సూచించింది.అధిక విద్యా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం కూడా ఒక పెద్ద సమస్యగా బిహెచ్ఎస్ఎస్ పేర్కొంది. సంఘటనల తర్వాత మాత్రమే ప్రభుత్వ నేతలు స్పందించడం, పరిష్కార చర్యలు తీసుకోవడం పటిష్టంగా లేకపోవడం విచారకరమని విమర్శించింది. "సంఘటనల తర్వాత మంత్రి గారు స్పందించడం సాధారణం అయిపోయింది. నిరంతర పర్యవేక్షణ లేదు," అని రఘునందన్ అన్నారు.ప్రైవేట్ హాస్టళ్లను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నెరెళ్ళ




శారద ఇటీవల చేయించిన ఆకస్మిక తనిఖీలు లోతైన లోపాలను వెలుగులోకి తెచ్చాయని, ఇలాంటి తనిఖీలు అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లపై కూడా చేయాలని బిహెచ్ఎస్ఎస్ కోరింది. ఆవాస పాఠశాలలు నడిపే ఏజెన్సీలు తగిన ప్రమాణాలు పాటించడం లేదని హెచ్చరించింది. తనిఖీలలో దోపిడీ లాంటి అనుచితాలు కనపడితే బాధ్యులను వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆ సంస్థ పిలుపునిచ్చింది.తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని పిల్లల కోసం సురక్షిత, ఆరోగ్యకరమైన, మానసికంగా మద్దతుగా ఉండే విద్యా వాతావరణాన్ని త్వరగా నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని బిహెచ్ఎస్ఎస్ ముగింపు వ్యాఖ్యలో పిలుపునిచ్చింది.

# తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల పరిస్థితులపై విద్యార్థుల ఆత్మహత్యల పెరుగుదల గర్జనకు దారితీసింది

**సమయజ్యోతి న్యూస్ డెస్క్, హైదరాబాద్, 15 జూలై 2025**

తెలంగాణలో ప్రభుత్వ నిర్వహణలోని ఆవాస పాఠశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యల వరుస కారణంగా బాల హక్కుల సంక్షేమ సంఘం (బిహెచ్ఎస్ఎస్) రాష్ట్ర ప్రభుత్వం నుండి తక్షణ చర్యలను కోరుతూ ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల సంధ్య, తనుష మహాలక్ష్మి, నవీంద్రా వంటి విద్యార్థుల మరణాలను రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యవస్థలో లోతైన సమస్యల సంకేతాలుగా ఆ సంఘం పేర్కొంది.ప్రతి రోజు మనం పిల్లలను కోల్పోతున్నాం. ఈరోజు సంధ్య, నిన్న తనుష. రేపు ఎవరు?" అని బిహెచ్ఎస్ఎస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఇంజమూరి రఘునందన్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్, ఎస్సి/ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్ మరియు బాల హక్కుల కమిషన్‌లు పేపర్ వర్క్ మాత్రమే చేయడం వల్ల పాఠశాల పరిస్థితులపై సక్రమ పర్యవేక్షణ జరగలేదని విమర్శించారు.గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజిబివి) వంటి విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యంపై రాష్ట్ర స్థాయిలో సమీక్ష సమావేశం సీఎం వెంటనే నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆ సంఘం కోరింది. ప్రతి మండలంలో కనీసం ఇద్దరు శిక్షణ పొందిన కౌన్సిలర్లను నియమించి విద్యార్థులకు మానసిక మద్దతు ఇవ్వడం, సమస్యలు ముందుగానే గుర్తించి సహాయం చేయడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భావోద్వేగ స్థితిని గమనించి మద్దతు సేవలకు మార్గనిర్దేశం చేయడంలో మరింత కృషి చేయాల్సిందిగా సూచించారు.పాఠశాలల్లో టాయిలెట్ల కొరత, నీటి సరఫరా లోపం, తక్కువ నాణ్యతా ఆహారం వంటి మౌలిక సదుపాయాల లోపాలను బిహెచ్ఎస్ఎస్ గంభీరంగా సూచించింది. వీటివల్ల విద్యార్థులు ప్రాథమిక పరిశుభ్రతా చర్యలను మిస్ కావడంతో తరచుగా అనారోగ్యం, మానసిక ఒత్తిడి ఏర్పడుతున్నాయని హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నట్లుగా తెలంగాణలో కూడా భోజన నాణ్యత పర్యవేక్షణ కోసం తెలంగాణ ఫుడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ ప్రతిపాదించింది. అలాగే, బాలికల భద్రతకు సంబంధించి విద్యాసంస్థలు, హాస్టళ్లను %షాంఇజు% టీమ్స్ పర్యవేక్షించాలని, హేరిస్మెంట్ నివారణ చర్యలు తీసుకోవాలని కోరింది.సామాజిక, ఆర్థికంగా పిరికిపడిన పిల్లలపై మానసిక ఒత్తిడి మరింత ఎక్కువగా ఉందని బిహెచ్ఎస్ఎస్ హెచ్చరించింది. సోషల్ మీడియా ప్రభావం, చదువులో ఒత్తిడి, కుటుంబ మద్దతు లేకపోవడం వల్ల విద్యార్థులు మానసిక సమస్యలలో పడిపోతున్నారని తెలిపింది. ఉపాధ్యాయులు విద్యార్థులను శిక్షించడం కాకుండా దయ చూపి, వారి సమస్యల మూలాలను అర్థం చేసుకోవాల్సిందని సూచించింది.అధిక విద్యా అధికారుల పర్యవేక్షణ లేకపోవడం కూడా ఒక పెద్ద సమస్యగా బిహెచ్ఎస్ఎస్ పేర్కొంది. సంఘటనల తర్వాత మాత్రమే





ప్రభుత్వ నేతలు స్పందించడం, పరిష్కార చర్యలు తీసుకోవడం పటిష్టంగా లేకపోవడం విచారకరమని విమర్శించింది. "సంఘటనల తర్వాత మంత్రి గారు స్పందించడం సాధారణం అయిపోయింది. నిరంతర పర్యవేక్షణ లేదు," అని రఘునందన్ అన్నారు.ప్రైవేట్ హాస్టళ్లను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నెరెళ్ళ శారద ఇటీవల చేయించిన ఆకస్మిక తనిఖీలు లోతైన లోపాలను వెలుగులోకి తెచ్చాయని, ఇలాంటి తనిఖీలు అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లపై కూడా చేయాలని బిహెచ్ఎస్ఎస్ కోరింది. ఆవాస పాఠశాలలు నడిపే ఏజెన్సీలు తగిన ప్రమాణాలు పాటించడం లేదని హెచ్చరించింది. తనిఖీలలో దోపిడీ లాంటి అనుచితాలు కనపడితే బాధ్యులను వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆ సంస్థ పిలుపునిచ్చింది.తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని పిల్లల కోసం సురక్షిత, ఆరోగ్యకరమైన, మానసికంగా మద్దతుగా ఉండే విద్యా వాతావరణాన్ని త్వరగా నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని బిహెచ్ఎస్ఎస్ ముగింపు వ్యాఖ్యలో పిలుపునిచ్చింది.

# రాష్ట్రంలోనే తెలంగాణ విశ్వవిద్యాలయం అగ్రభాగాన ఉంది

## గవర్నర్ మరియు ఛాన్లర్ మాన్య జిష్ణుదేవ్ వర్మ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

ఈరోజు తెలంగాణ విశ్వవిద్యాలయంలో ప్రతిష్టాత్మకమైన రెండవ స్నాకోత్సవం విజయవంతం మైందని వైస్ -ఛాన్లర్ ఆచార్య టి యాదగిరిరావు తెలిపారు. విశ్వవిద్యాలయ క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన స్నాతకోత్సవ ప్రాంగణంలో స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందం, బాంబు డిస్పోజల్ టీం, మరియు ఇంటలిజెన్స్ అధికారులు పర్యవేక్షణలో భారీ బందోబస్తు మధ్య అంగరంగ వైభవంగా స్నా తకోత్సవం పూర్తయింది. ఈ సందర్భంగా గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ చాన్లర్ విష్ణుదేవ్ వర్మ కి ఏడవ పటాలపు గాడ్ ఆఫ్ హొనర్ టీం మరియు బ్యాండ్ టీంఆర్ఎస్ఐ కొమ్ము శ్రీకాంత్ ఆధ్వర్యంలో గౌరవ వందనం సమర్పించినారు. అనంతరం గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ కులపతి మాన్య జిష్ణుదేవ్ వర్మ నాతకోత్సవాన్ని ఉద్దేశిస్తూ ప్రసంగిస్తూ రాష్ట్రం పేరుతో ఏర్పాటుచేసిన తెలంగాణ విశ్వవిద్యాలయానికి రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని గర్వంగా చెప్తున్నానని తెలిపారు. చైతన్యవంతమైన ఈ మట్టిలోని ప్రజల ఆకాంక్షలు, సామర్థ్యాలు విశ్వవిద్యాలయ అభివృద్ధిలో స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ విశ్వవిద్యాలయం సాధించిన విజయాలు, విశేషమైన ప్రగతిపూర్వకమైన సంఘటనలు రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 2006లో ఆరు కోర్సులతో ప్రారంభమై నేడు ఏడు విభాగాలలో 24 ఉపవిభాగాలుగా 31 కోర్సులతో బిక్నూరు సారంగపూర్ క్యాంపస్లతో సహా ఇక్కడ ప్రధాన క్యాంపస్ లో విద్యా వికాసం చెందడం ఆనందంగా ఉందని తెలిపారు. గడిచిన 19 సంవత్సరాల కాలంలో ఇక్కడి అధికారులు అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధకుల ఉమ్మడి కృషి అంకితభావం ప్రతిబింబి స్తుందన్నారు. స్నాతకోత్సవ ఏర్పాట్లు కేవలం విద్యాపరమైన లక్ష్యసాధన మాత్రమే కాదని విశ్వవిద్యాలాయంలో నాణ్యమైన, సాంకేతిక విద్య, ఉపాధి కల్పించే భవిష్యత్ ప్రయాణానికి మార్గాన్ని నిర్దేశిస్తుందన్నారు. 2023 - 24 రాష్ట్ర ఆర్థిక సర్వే ప్రకారం 51 శాతం పట్టభద్రులు దేశానికి నైపుణ్యాల కొరత తీరుస్తూ ఉద్యోగాలు పొందుతున్నా రన్నారు. ఈ విశ్వవిద్యాలయం అనేకమైన, ఆశాజనకమైనటువంటి పారిశ్రామిక విద్యాపరమైన సంబంధాలతో ముందుకు పోవడం స్వాగతించాల్సిం దన్నారు .ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చెప్పినట్లు విద్య యొక్క అంతిమ లక్ష్యం సృజనాత్మకమైన మానవుని తయారు చేయడంతో పాటు , ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటూ చారిత్రాత్మకమైన అభివృద్ధిని స్పృశించడం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొఠారి కమిషన్ లో చెప్పినట్లుగా దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందనేది విశ్వవిద్యాలయ విజయాలు రుజువు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన భారత రసాయన శాస్త్ర సాంకేతిక సంస్థ మాజీ డైరెక్టర్ ఆచార్య శ్రీవారి చంద్రశేఖర్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం నుండి బయటకు వెళ్లిన ప్రతి విద్యార్థికి ఆందోళనతో పాటు అవకాశాలు కనిపిస్తాయి అన్నారు. ఆందోళన చెందకుండా అవకాశాల వైపు పరిగెత్తాలి అన్నారు. వర్తమాన కాలంలో అనేక అవకాశాలతో విద్యార్థులు తమ నైపుణ్యాలను, కౌశలాలను, అభిరుచులను ఉపయోగించుకొని అనేక రకాలుగా స్థిరపడే అవకాశం ఉందన్నారు. వారి వారి శక్తి సామర్థ్యాల మేరకు, అభిరుచి మేరకు కొందరు పరిశోధకులుగా మరికొందరు పారిశ్రామికవేత్తలుగా వ్యవస్థాపకులుగా ప్రజాసేవకులుగా విద్యావేత్తలుగా ఉన్నత ఉన్నతంగా స్థిర పడుతున్నరన్నారు. విద్యార్థులు ముఖ్యంగా గుర్తుంచు కోవాల్సింది జీవితమనేది పందెం లాంటిది కాదని ఇది ఒక ప్రయాణం మాత్రమేనని గుర్తు చేసినారు. ఈ ప్రయాణానికి సమయస్ఫూర్తి లోతైన అధ్యయనం తో పాటు తీసుకునే నిర్ణయాలు మీద భవిష్యత్ నిర్ణయం జరుగుతుందని తెలిపారు. వైస్ ఛాన్లర్ ప్రొఫెసర్ ఈ యాదగిరిరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో కొనసాగుతున్న కోర్సుల వివరాలతో పాటు అవస్థాపన సౌకర్యాలను సమగ్రంగా తెలియజేసినాడు. విశ్వవిద్యాలయంలో సమీప భవిష్యత్తులో ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పరిపాలనా భవనము 500 మంది విద్యార్థినిలకు అన్ని రకాల వసతులు ఉండే విధమైన బాలికల హాస్టల్ ను, వెయ్యి మంది కెపాసిటీతో ఉండే ఆడిటోరియం అన్ని హంగులతో క్రీడా మైదానం అభివృద్ధి లాంటి భవిష్యత్ ప్రణాళికలను తెలియజేశారు. విశ్వ విద్యాలయం విస్తరణలో భాగంగా విశ్వవిద్యాలయ పరిధిని నిజామాబాదు కామారెడ్డి నుండి ఆదిలాబాద్ నిర్మల్ జిల్లాలకు విస్తరించే కృషి చేస్తానన్నారు. ఈ విశ్వవిద్యాలయ మౌలికమైన అభివృద్ధి, ప్రజా ప్రతినిధులతో పాటు,బోధన బోధనేతర సిబ్బంది యొక్క కృషి మీదనే ఆధారపడుతుందని తెలియజేశారు. ఈ స్నాతకోత్సవంలో 15 విభాగాలలో 2014 నుండి 2023 వరకు 132 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందించినారు. 156 మంది పరిశోధకులకు డాక్టరేట్ పట్టాలనిచ్చి నారు. ఈ స్నాతకోత్సవంలో డీన్స్ ప్రొఫెసర్ గంటా చంద్రశేఖర్, ప్రొఫెసర్ అపర్ణ, ప్రొఫెసర్ రాంబాబు, ప్రొఫెసర్ లావణ్య, ప్రొఫెసర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ స్నాతకోత్సవంలో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ హారతి, ప్రొఫెసర్ నాగరాజు, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ విద్యావర్ధిని, ప్రో అరుణ ప్రొఫెసర్ నాగరాజు పాత, పి ఆర్వో డైరెక్టర్ డా. ఏ పున్నయ్య లతో పాటు బోధన బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులు ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ కు ఘన స్వాగతం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్, జూలై 16 :**

నిజామాబాద్ జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఉదయం 11.05 గంటలకు డిచ్పల్లిలోని పోలీస్ బెటాలియన్ కు చేరుకున్న గవర్నర్ ను ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. రాజ్యసభ సభ్యులు కేఆర్. సురేష్ రెడ్డి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, బెటాలియన్ కమాండెంట్ సత్యనారాయణ, తెలంగాణ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి తదితరులు గవర్నర్ కు సాదర స్వాగతం పలికారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం, బెటాలియన్ గెస్ట్ హౌస్ ఆవరణలో ఉన్నతాధికారులతో కలిసి గవర్నర్ మొక్కలు నాటారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ ప్రత్యేక కాన్వాయ్ లో గవర్నర్ తెలంగాణ విశ్వ విద్యాలయానికి చేరుకుని, స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. గవర్నర్ పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నేతృత్వంలో జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.







# బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**సమయజ్యోతి న్యూస్ జూలై 16 బజార్ హత్నూర్**

హైదరాబాద్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న రాజకీయ పరిస్థితులపై చర్చించారు అలాగే రాబోవు స్థానిక సంస్థలు ఎన్నికల పై కూడా చర్చకు వచ్చినట్లు ఆయన తెలిపారు

# విశ్వబ్రాహ్మణుల వనభోజనాలు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం మోహినికుంట గ్రామం ముత్యాల పోచమ్మ ఆలయం ఆవరణలో బుధవారం విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో భక్తులతో వనభోజనాలు నిర్వహించారు. కార్యక్రమంలో రుద్రోజి శివకుమార్, రుద్రోజి లత, రుద్రోజి హర్ష, రుద్రోజు అంకిత్, రుద్రోజి సత్యనారాయణ, రుద్రోజి నరసింహ చారి, రుద్రోజి భాగ్య, రుద్రోజి శ్రీనివాస్, రుద్రోజి యాదగిరి, రుద్రోజి బాలనర్సయ్య, ఎన్.రాజు , మెరుగు సతీష్ గౌడ్, మెరుగు లింగం పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక అభివృద్ధికి ఇందిరా మహిళా శక్తి దోహదం ప్రావిణ్య సంగారెడ్డి జిల్లా కలెక్టర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురమ్**

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళల జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపుతున్నదని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు బుధవారం పటాన్చెరువు లో జరిగిన నియోజకవర్గ స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలకు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి హాజరయ్యారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం ఉపాధి పథకాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం బ్యాంకు లింకేజి రుణాలు మంజూరు చేయడం ద్వారా మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నట్లు తెలిపారు పటాన్చెరు నియోజకవర్గం లోని అమీనాపూర్ గుమ్మడిదల జిన్నారం పటాన్ చెరువు ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులకు బ్యాంకులింకేజ్ రుణాలు కింద ముప్పై ఆరుకోట్ల నలభై నాలుగు లక్షల పద్దెనిమిది వేల రూపాయలు (36 ,44,18000) ఐదుగురు సభ్యులకు ప్రమాద భీమా మరియు లోన్ భీమా ఇన్సూరెన్సు క్లెయిమ్ కింద పన్నెండు లక్షల యాభై వేల తొమ్మిదివందల తొంభై మూడు రూపాయల చెక్ లను పంపిణి చేశారు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడంతోపాటు ప్రమాద భీమా ను కూడా కల్పిస్తుందన్నారు బ్యాంకు లింకేజీ శ్రీనిధి ద్వారా మహిళలకు రుణాలు అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పెట్రోల్ పంపు మహిళా శక్తి క్యాంటీన్లు విజయవంతంగా నడుస్తున్నట్లు తెలిపారు మహిళలు వ్యాపార రంగంలో రాణించడం కోసం మహిళా శక్తి కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు మహిళలు తయారు చేసే ఉత్పత్తులను మార్కెటింగ్ పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు పీఎం కౌశల్ యోజన కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ యూనిట్లు




ఏర్పాటుకు కూడా రుణాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు వీటితోపాటు అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను మహిళా సంఘాల సభ్యులతో ఏర్పాటుచేసి ప్రభుత్వ పాఠశాలలో జరిగే అభివృద్ధి పనులు మహిళా సంఘాల సభ్యులతో జరిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు రానున్న రోజుల్లో మహిళలకు ఇంకా ఎక్కువ మొత్తంలో ప్రభుత్వ సహాయాన్ని అందజేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ మెప్మా ల ఆధ్వర్యంలో సంయుక్తంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పటాన్ చెరువు నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజ సంబంధిత శాఖల అధికారులు ఎస్ హెచ్ జి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బోనాల పండగ.. పోతురాజుల విన్యాసాలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో బుధవారం ఆషాడ బోనాలను నిర్వహిచారు. వివిధ రకాల బోనాలను ఊరేగింపుగా ప్రధాన వీధుల గుండా నిర్వహించి, పోచమ్మలకు బోనాలు, నైవేద్యాలు సమర్పించారు. గ్రామ దేవతలు పెద్ద పోచమ్మ, నల్ల పోచమ్మ, ఐదుసెతుల పోచమ్మ, పెద్దమ్మ, మహాలక్ష్మి, శ్రీ నిమిషంబదేవి అమవార్లకు నైవేద్యలను సమర్పించారు. పాఠశాల విద్యార్థుల పోతురాజుల విన్యాసాలు అకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఆకుల లక్సమాన్, విగ్నేశ్వర్, పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్,సూపెర్వైసోర్ బి. రాజేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# మహిళామణులు ఆర్థికంగా బలపడేందుకు... స్వయం సమృద్ధి... సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి

## 8552 స్వయం సహాయక సంఘాలకు రూ.12 కోట్లు.. రుణాలకు వడ్డీ చెల్లింపు.. సభ్యుల హర్షం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

మహిళా మణులు ఆర్థికంగా బలపడేందుకు... స్వయం సమృద్ధి సాధించేందుకు జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు ఇందిరా మహిళా శక్తి కింద తీసుకున్న రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. 2024- 2025 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో రుణాలు తీసుకొని, సకాలంలో చెల్లించిన జిల్లాలోని 8552 ఎస్ హెచ్ జీ)లకు దాదాపు రూ.12 కోట్ల వడ్డీ డబ్బులు పంపిణీ చేయనున్నది.. జిల్లాలోని స్వయం సహాయక మహిళా సంఘాలు (ఎస్ హెచ్ జీ) 8552 లకు ఈ నెల 17వ తేదీన వేములవాడ నియోజకవర్గంలో, 18వ తేదీన సిరిసిల్ల నియోజకవర్గంలో పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.



**నాలుగు నియోజకవర్గాల పరిధిలో..**

వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ అర్బన్ మండలంలోని 365 ఎస్ హెచ్ జీ లకు రూ. 46.84 లక్షలు, వేములవాడ రూరల్ మండలంలోని 442 ఎస్ హెచ్ జీ లకు రూ.58.81 లక్షలు, చందుర్తి మండలంలోని 613 ఎస్ హెచ్ జీ లకు రూ.82.50 లక్షలు, రుద్రంగి మండలంలోని 325 ఎస్ హెచ్ జీలకు రూ.41.61 లక్షలు, కోనరావుపేట మండ లంలోని 910 ఎస్ హెచ్ జీ లకు రూ. 113. 32 లక్షలు, మొత్తం 2655 ఎస్ హెచ్ జీ లకు రూ. 3 కోట్ల 43 లక్షల వడ్డీ రానున్నది. సిరిసిల్ల నియోజకవర్గంలోని తంగళ్ళపల్లి మండలంలోని 926 ఎస్ హెచ్ జీ లకు రూ. 124.40 లక్షలు, గంభీరావుపేట మండలంలోని 1004 ఎస్ హెచ్ జీ లకు రూ.141.34 లక్షలు, ముస్తాబాద్ మండలంలోని 1018 ఎస్ హెచ్ జీ లకు రూ. 138.68 లక్షలు, వీర్నపల్లి మండలంలోని 280 ఎస్ హెచ్ జీ లకు రూ.34.76 లక్షలు, ఎల్లారెడ్డిపేట మండలంలోని 1022 ఎస్ హెచ్ జీ లకు రూ.150.85 లక్షలు.. మొత్తం 4250 ఎస్ హెచ్ జీ లకు రూ. 5కోట్ల 90 లక్షల వడ్డీ రానున్నది. చొప్పదండి నియోజకవర్గంలోని బోయినపల్లి మండలంలోని 696 ఎస్ హెచ్ జీ లకు రూ. 98.90 లక్షలు, మానకొండూరు నియోజకవర్గంలోని 951 ఎస్ హెచ్ జీ లకు రూ.145. 51 లక్షల వడ్డీ రానున్నది.

**మహిళా సంఘాల సభ్యుల్లో హర్షం.**

జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 8552 ఎస్ హెచ్ జీ లకు రూ. 11 కోట్ల 77 లక్షల 52 వేల వడ్డీ తిరిగి చెల్లించేందుకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. తాము తీసుకున్న రుణాలకు రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ తిరిగి చెల్లించనుండడంతో మహిళా సంఘాల సభ్యుల్లో హర్షం వ్యక్తం అవుతుంది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# కేంద్ర మంత్రులను కలిసిన మాలీ సంఘం నేతలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**


అఖిల భారతీయ మలి మహా సంఘం అధ్వర్యంలోకేంద్ర రోడ్డు రవాణా రహదారులు కార్పోరేట్ వ్యవహారాలమంత్రి కలసిన మలి మహా సంఘంనాయకులుఈ సందర్భంగా వారు మాట్లాడుతుమేము ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆంధ్రాలో ఎస్టీలుగా తెలంగాణలో బీసీలుగా ఉన్న కారణంగా గత 20 సంవత్సరాలు అనేక ఉద్యమాలు చేసి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచిన కారణంగా గిరిజన రిజర్వేషన్లను 6 నుండి 10 శాతానికి పెంచుతూ అందులో మాలి కులస్తులను కలపాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి ఆమోదం కోసం కేంద్రానికి పంపించింది. గత రెండు సంవత్సరాలుగా ఆ బిల్లు కేంద్రం వద్ద పెండింగ్లో ఉంది. కావున వెంటనే దానిని ఆమోదించి మాలిలకు ఎస్టీ హెూదా కల్పించి మహాత్మ జ్యోతిరావు పూలే వారసులైన మాలికులస్తులకి సామాజిక న్యాయం కల్పించాలని సవినయంగా ప్రార్థిస్తున్నాము అని విన్న వించడం జరిగింది

లిసానుకూలంగా స్పందించిన మంత్రి తప్పకుండా తదుపరి పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్య క్రమం లో అఖిల భారతీయ మలి మహా సంఘం రాష్ట్ర జిల్లా యువజన సంఘంనాయకులు నాగోషే శంకర్ కవుడే దత్తు సెండే సోమేశ్వర్ నాగోషే సాగర్ గుర్నులే మారుతి కొట్రంగే సాగర్ మోహర్లే శ్రీకాంత్ పాల్గొవడం జరిగింది



# ప్రిన్సిపాల్ బి.ఐలయ్య చేరిక

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారము నూతన ప్రిన్సిపాల్ బి.ఐలయ్య పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయన సంగారెడ్డి జిల్లా జిన్నారం కళాశాల నుంచి బదిలీపై ఇక్కడ చేరారు. కళాశాల అధ్యాపకులు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించాలి

## : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సమయజ్యోతి న్యూస్ నిర్మల్**

**బ్యూరో జూలై 16.**

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ నిర్మల్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు.బుధవారం నిర్మల్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటైన చిన్నపిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, చిన్నారులకు అన్ని రకాల వైద్య సేవలు మెరుగ్గా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఔట్ పేషెంట్ వార్డుల్లో చికిత్స కోసం వచ్చిన ప్రజలతో మాట్లాడుతూ, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కాలానుగుణ వ్యాధుల కారణంగా రోగుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. రోజువారీగా ఓపీ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఆసుపత్రిలోని మందుల గదులు, టీకా నిల్వలపై వివరాలు తెలుసుకుని, అవసరమైనన్ని మందులు, వ్యాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలతో వైద్యం అందించడం జరుగుతుందని భరోసా కల్పించారు. అనంతరం ల్యాబొరేటరీ విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న పరీక్షల వివరాలు తెలుసుకుని, అవసరమైన అన్ని రోగ నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రిలో పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు.అంతకుముందు జీడియాట్రిక్ వార్డును పరిశీలించిన కలెక్టర్, వృద్ధులకు అందుతున్న వైద్య సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. అవసరమైతే



అదనపు సిబ్బంది నియమించి, పరిశుభ్రత, ఔషధాల లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, అవుట్‌పోస్ట్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, పార్కింగ్ ఏర్పాట్లను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్శనలో ఆసుపత్రి పర్యవేక్షకుడు గోపాల్ సింగ్, వైద్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్‌ను లంచం వసూళ్లలో ఏసీబీ అరెస్టు

**సమయజ్యోతి న్యూస్, హైదరాబాద్, జూలై 16**

పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ వీరవల్లి కనకరత్నం అధికార సంబంధిత పనుల కోసం రూ. 50,000 లంచం డిమాండ్ చేసి, అందుకున్న సమయంలో ఆన్-క్యాచ్ అయినట్లు ఆంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) అధికారులు వెల్లడించారు. కంటికి వచ్చిన సమాచారం మేరకు, కనకరత్నం లంచం డిమాండ్ చేసినది ఉద్యోగి మార్చడం మరియు పోస్టింగ్ ఏర్పాట్ల కోసం అని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.ఈ లంచం వసూళ్లలోపే ఆయన చేతిలోనుండి లంచు స్వాధీనం చేసుకున్నారు. ఆ వ్యక్తి ఎడమ చేయి వేళ్ళపై జరిగిన రసాయన పరీక్షలో లంచు డబ్బు ఉన్నట్లు నిర్ధారణ అయింది.అరవై దశల్లో లంచం వసూలు చేస్తున్న కనకరత్నాన్ని ఏసీబీ అధికారులు ఆ ప్రదేశంలోనే అరెస్ట్ చేశారు. ప్రస్తుతం అతనిని న్యాయస్థానంలో హాజరు చేస్తున్నారు. ఈ కేసు పర్యవేక్షణలో ఎర్రమంజిల్లోని పంచాయతీరాజ్ కార్యాలయంలో కూడా ఏసీబీ సోదాలు జరుగుతున్నాయి.ఇదే సందర్భంలో, కనకరత్నం ఇటీవలే తన పదవీ విరమణ చేయగా, ఈ ఘటనకు ముందు ప్రభుత్వ ఆధ్వర్యంలో అతని పదవీ కాలాన్ని మరో ఏడాది పొడిగించారు. ఈ అరెస్టు ప్రభుత్వం శాఖలలో లంచం వ్యాప్తిని అడ్డుకునేందుకు ఏసీబీ చేస్తున్న నిరంతర ప్రయత్నాల్ని ప్రతిబింబిస్తోందని అధికారులు పేర్కొన్నారు. విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.




# ఫైలేరియా నివారణ కై ప్రజల్లో అవగాహన పెంపు

## కార్పొరేటర్ సింధుఆదర్శ్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

భారతి నగర్ డివిజన్ వార్డ్ కార్యాలయం లో ప్రైమరీ హెల్త్ కేర్ వైద్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఫైలేరియా నివారణ కై జాతీయ వారోత్సవం ఆగస్ట్ 10 నుండి 25 వరకు జరిగే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫైలేరియా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ప్రభుత్వంచే ఉచితంగా పంపిణీ చేస్తున్న డైఇథిల్కార్బమజిన్ అల్బెండజోల్ ఇవెర్మెక్టిన్ మాత్రలను తీసుకోవాలని ప్రజలను కోరారు ఈ మందుల సేవనంతో బొద్దు వ్యాధి (ఫైలేరియా) నుండి రక్షణ పొందవచ్చని తెలియజేశారు

వ్యాధి వ్యాప్తికి దోహదపడే దోమల పెరుగుదలను నియంత్రించేందుకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వలను నియంత్రించాలని ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమం లో ఆర్సిపురం ప్రైమరీ హెల్త్ కేర్ డాక్టర్ కల్పన బస్తీ దవాఖాన డాక్టర్ స్రవంతి ఆషుతోష్ సిబ్బంది భాస్కర్ రెడ్డి మల్లేశం ఏఎన్ఎం సారా సూపర్వైజర్ సరిత ఎల్ఐజీ కాలనీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి విద్యుత్ నగర్ ప్రెసిడెంట్ అజీమ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి సర్కిల్ యూత్ ప్రెసిడెంట్ నరసింహ మైనార్టీ సెక్రెటరీ గౌస్ మైనార్టీ నాయకులు కుతుబుద్దీన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు



# ఉత్తమ ప్రతిభ కనబరిచిన కృష్ణ మండల విద్యాధికారికి ఘన సన్మానం

## చేసిన విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రానా మరియు నవీన్ నికోలస్ ఐఏఎస్

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణ పేట జిల్లా**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో బుధవారం ఐదు జిల్లాల జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల సమీక్ష సమావేశంలో డా.యోగితా రానా( విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ) ఐఏఎస్,నవీన్ నికోలస్ ఐఏఎస్ (డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్) ఆర్జెడి విజయలక్ష్మి మరియు మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నారాయణపేట జిల్లా కృష్ణ మండల విద్యాధికారి నిజాముద్దీన్ ఘనంగా సన్మానించారు. జిల్లాలో కృష్ణ మండలంలో పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించినందుకు, 2025-26 విద్యా సంవత్సరానికి గాను బడిబాటలో భాగంగా అధిక సంఖ్యలో ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం, ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ విభాగంలో జిల్లాలోనే మన కృష్ణ మండలం మొదటి స్థానంలో ఉండటం. ఆన్లైన్ అంశాలకు సంబంధించి ప్రోగ్రెషన్ ఆక్టివిటీస్, యూనిఫామ్ డిస్ట్రిబ్యూషన్, టెక్స్ట్ బుక్స్ డిస్ట్రిబ్యూషన్స్, నోట్ బుక్ డిస్ట్రిబ్యూషన్ ఇతరతర ఆన్లైన్ అంశాలలో జిల్లాలో మన కృష్ణ మండలం ముందుండడం,కృష్ణ మండలంలో ప్రభుత్వ పాఠశాల పనితీరును కూడా చూసి మండల విద్యాధికారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ కృష్ణ మండలాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో ఉండుటకు కృషిచేసిన ఉన్నత ప్రాథమికోన్నత ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమీక్ష సమావేశమంలో ఆర్జెడి విజయలక్ష్మి, నారాయణపేట జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ విద్యాసాగర్, సీఎంఓ రాజేందర్, సెక్టోరల్ ఆఫీసర్ నాగార్జున రెడ్డి మరియు జిల్లా మండల విద్యాధికారులు ఆంజనేయులు,అనిల్ గౌడ్,మురళీధర్ రెడ్డి, కృష్ణారెడ్డి,గాయత్రి,బాలాజీ, గణేష్ సింగ్, కిషోర్, బాలకృష్ణ పాల్గొన్నారు.



# కాళేశ్వరం అవినీతి కుంభకోణం

## : ఇంజనీర్ల పై ఈడీ విచారణ

**సమయజ్యోతి న్యూస్ డెస్క్, హైదరాబాద్, జూలై 2025**

ప్రముఖ కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టులో పనిచేసిన ఇంజనీర్ల పై అవినీతిపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన విచారణను వేగవంతం చేసింది. ప్రభుత్వ నిధులను ప్రైవేటు కంపెనీలలో పెట్టుబడిగా మళ్లించడం, విదేశాల్లో దోస్తినేషన్ మ్యారేజ్‌ల కోసం ఖర్చు చేయడం వంటి ఆరోపణలపై ఈడీ కఠినంగా దృష్టి సారిస్తోంది. మూలాలను పరిశీలించినప్పుడు, మాజీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) మురళీధర్ రావు కుమారుడు అభిషేక్ రావు అనేక ప్రైవేట్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టినట్లు తెలిసింది. ఈ పెట్టుబడులపై ఈడీ విచారణ నిర్వహిస్తోంది.కాళేశ్వరం ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నూనె శ్రీధర్ కుమారుడు వివాహం థాయ్‌ల్యాండ్‌లో జరిగిన నేపథ్యంలో, ఆ వివాహం ఖర్చులపై కూడా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ప్రభుత్వ నిధులు విదేశీ వివాహ ఖర్చులకు ఉపయోగించబడ్డాయా అనే విషయాన్ని ఈడీ తన దర్యాప్తులో భాగంగా పరిశీలిస్తోంది.ఈ కేసు ద్వారా కాళేశ్వరం వ్యవహారంలో ఇంజినీర్ల అవినీతి మాత్రమే కాకుండా నగదు లావాదేవీలపై కూడా ఈడీ తొలి సారి విచారణ చేయనున్నది. ఇది దర్యాప్తు విస్తరణగా భావించబడుతోంది.అదనంగా, నూనె శ్రీధర్, మురళీధర్ రావు, హరిరామ్ నాయక్ లకు సంబంధించిన అవినీతి కేసుల వివరాలు ఏసీబీ నుండి ఈడీ కోరింది.

ప్రభుత్వ ప్రాజెక్టుల్లో అవినీతి నివారణకు, నిధులను దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడానికి ఈ దర్యాప్తు కీలకం. విచారణ కొనసాగుతుండగా మరిన్ని వివరాలు వెల్లడించనున్నాయి.



# త్రిబుల్ ఐటీ బాసరకు రెండో విడతగా ఇద్దరి ఎంపిక

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

బాసర ఐఐఐటికి రెండవ విడతగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు జి.రుచిత, బి.అవనిక ఎంపికవడం పట్ల బుధవారం ప్రిన్సిపల్ నరసింహ రాజు, అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేసి, వారిని అభినందించారు. ఈ యేడు త్రిబుల్ ఐటీ బాసరకు మొత్తంగా 13 మంది విద్యార్థులు ఎంపికవడం విశేషం.





# బాధితుడికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి ఆర్మూర్ టౌన్**

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బుధవారం బీజేపీ దళిత మోర్చా అధ్యక్షులు బ్యావత్ సాయి కుమార్ చేతుల మీదుగా బాధితులు నరేందర్ కు సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేశారు. దీనికి చొరవ తీసుకున్న ఎమ్మెల్యే రాకేష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




# 'వెల్పూర్' లో 163 బిఎన్ఎస్ఎస్ అమలు : సిపి సాయి చైతన్య

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

వెల్పూర్ మండల చుట్టు ప్రక్కల ప్రజలు గురువారం ఉదయం 6 గంటల నుంచి శుక్రవారం ఉదయం ఆరు గంటల వరకు వేల్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాల్లో శాంతిభద్రతలకు ఆటంకం కలగకుండా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, నిషేధిత ఉత్తర్వులు జారీ చేసినట్లుగా ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఎక్కడ కూడా నలుగురు కంటే ఎక్కువ మంది గుమికూడ వద్దని, ఈ ఉత్తర్వులను అధిగమించిన వారి పై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




# 10లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం

## వచ్చే ఏడాది 13 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం

## ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో సిఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ,జూలై16(సమయజ్యోతి):**

ఏపీలో తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏడాదిలో 10లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని సీఎం చంద్రబాబు తెలిపారు. వచ్చే ఏడాది 13 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. 'స్వర్ణాంధ్రప్రదేశ్-2047'పై టాటా సంస్థల ఛైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలో ఏర్పాటైన టాస్క్‌ఫోర్స్ తమ నివేదికను సీఎంకు దిల్లీలో అందజేసింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధికి నివేదికలో టాస్క్‌ఫోర్స్ పలు సూచనలు చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ప్రస్తుతం కాలంలో సాంకేతికత అనేది గేమ్ ఛేంజర్. ఈ సాంకేతిక యుగంలో ప్రభుత్వాల వద్ద ప్రజల డేటా ఉంటు-ంది. రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి వాట్సప్‌లో మరిన్ని పౌర సేవలు అందుబాటులో వస్తాయి. కుప్పం నుంచి డిజిటల్ హెల్త్ కార్డుల కార్యక్రమం చేపడతాం. ఏపీలో చాలా అవకాశాలు ఉన్నాయి. విశాఖ, విజయవాడ, తిరుపతి వ్యాపారానికి అనుకూల నగరాలు. విశాఖకు గూగుల్ రాబోతోంది. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం పీ-4 పాలసీ తీసుకొచ్చాం' అని చంద్రబాబు వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుదాం

## బిఆర్ఎస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ.... నారాయణ పేట జిల్లా**



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి పార్టీ శ్రేణులకు,ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బుధువారంకృష్ణ మరియు మాగనూర్ మండలాల విస్తృత స్థాయి సమావేశాన్ని మండల కేంద్రంలోని ముడుమాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా రాంమోహన్ రెడ్డి,చిట్టెం సుచరితమ్మ హాజరయ్యారు. ఈ సమావేశంలో ముందుగా పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తమకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పద్దెనిమిది నెలల పాలనలో ఎదురైన సమస్యలపై మాట్లాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి అందరు సిద్ధంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లను కృష్ణ మరియు మాగనూర్ మండలాలలో ఎక్కువ మంది గెలిపించుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో మేము గెలిస్తే ఆరు గ్యారెంటీ అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్క గ్యారంటీ సక్రమంగా అమలు చేయలేదని వీటన్నిటిని జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ మరియు జడ్పీటీసీ ఎన్నికల్లో గ్రామాలలో మహిళలకు, రైతులకు వివరంగా తెలిపే బాధ్యత మీపై ఉందని అన్నారు.రైతులకు రైతుబంధుని ఎగ్గొట్టారని, అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే తప్ప చేసిందేమి లేదు అని అన్నారు. కాబట్టి ఈ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని ఆ బాధ్యత ముఖ్య నాయకులు కార్యకర్తలు తీసుకోవాలన్నారు.అలాగే గ్రామాల్లో చదువుకున్న వ్యక్తిని పనిచేసే వ్యక్తిని ఈ ఎన్నికల్లో గెలిపించుకుని అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ విస్తృతస్థాయి సమావేశం లో చిట్టెం సుచరితమ్మ,రాజుల ఆశిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ లు నరసింహ గౌడ్, రాజేష్ గౌడ్,మాజీ జడ్పీటీసీ తనయుడు శివరాజ్ పాటిల్, ప్రధానకార్యదర్శి మోనేష్,మాగనూర్ మండల అధ్యక్షుడు ఎల్లారెడ్డి, మాజీ కో-ఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్,కృష్ణ మండల ఉపాధ్యక్షుడు శంకర్ నాయక్,మహాలింగ,మాజీ సర్పంచ్ లు శివప్ప, అంబ్రెష్, తిప్పయ్య, ఎంపీటీసీ మ్యాకల రాంచేందర్,బాలప్ప,అశోక్ గౌడ్,చెన్నయ్య గౌడ్, గిరి జోషి,తిమ్మప్ప,కావలి హనుమంతు,రవి కుమార్,భీమ్, రెడ్డి,శేఖర్,రవి,మహేష్,సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ,ఫోర్జరీ పత్రాలతో ప్రభుత్వ రోడ్డు ఆక్రమణకు కుట్ర,ఇద్దరి అరెస్ట్.

## అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్,శాంతినగర్ కు చెందిన ఫిర్యాదుదారుడు కౌటిల్ వార్ సుశీల్ (63) ఆస్తికి సంబంధించి ఎదుర్కొంటున్న మోసాలపై చేసిన ఫిర్యాదులోని వివరాలను అదిలాబాద్ డి.ఎస్.పి.ఎల్ జీవన్ రెడ్డి బుధవారం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. నిందితులు,1) రంగినేని శ్రీనివాస రావు తండ్రి రంగినేని సూర్య ప్రకాష్ రావు (అరెస్టు).,2) రంగినేని సూర్యప్రకాష్ రావు(అరెస్టు చేయాల్సి ఉంది).,3)జలగం శ్వేత భర్త జలగం అమూల్ (అరెస్టు చేయాల్సి ఉంది).,4)జలగం అమూల్(అరెస్టు). డిఎస్పి ఫిర్యాదులో పేర్కొన్న వివరాలను వెల్లడిస్తూ,రంగినేని సూర్యప్రకాశ్ అనే వ్యక్తి తన కుమారుడు రంగినేని శ్రీనివాస్,కుమార్తె రంగినేని స్వేత మరియు అల్లుడు జలగం అమూల్ తో కలిసి ప్రభుత్వ రోడ్డును అక్రమంగా ఆక్రమించి కబ్జా చేసిన ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.జలగం అమూల్ తప్పుడు విధానం ద్వారా రోడ్డు ను కబ్జా చేసి,మున్సిపాలిటీ ద్వారా అసెస్మెంట్ తీసుకొని,డోర్ నెం.1-1-54/5/1/%రూ%/1 శాంతినగర్‌లోని ఓపెన్ ప్లాట్‌ను సంపాదించి,దానికి పన్నులు చెల్లించినట్టుగా 24.03.2016, 24.05.2017 తేదీలలో రసీదులు చూపిస్తూ చెల్లింపుల ఆధారంగా దాన్ని తన భార్య రంగినేని స్వేతకు 01.04.2016న గిఫ్ట్ డీడ్ (2487/2016) నమోదు



చేశారు.దీనిని రంగినేని సూర్యప్రకాశ్,ఎన్.బీ. శీకాంత్ అటెస్టు చేశారు.ఈ ఆధారంగా మున్సిపల్ కౌన్సిల్ వారు ఆ స్థలాన్ని రంగినేని స్వేత పేరు మీద మ్యూటేషన్ చేసి.ఆదిలాబాద్ అర్బన్ రెవెన్యూ కార్యాలయంలో దానిని దాదాపు 22,900/- రూపాయలను చలాన్ చెల్లించినట్లు నకిలీ చలాన్ పత్రాలు సృష్టించి,తహసీల్దార్ ఇచ్చినట్లు గా 10.11.2017న పట్టా (నెం. సీ/1246/104) ఇచ్చినట్లు నకిలీ క్రమబద్ధీకరణ ఉత్తరువులను సృష్టించినట్లు తెలిపారు. ఫిర్యాదుదారుడు కౌటిల్ వార్ సుశీల్ ఇది ప్రభుత్వ రోడ్డుకు చెందినదిగా పేర్కొంటూ,తమ పరిశ్రమకు సమీపంగా ఉన్న ఈ రోడ్డును ఆక్రమించటం వలన తాము,అలాగే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నామని ఫిర్యాదులో పేర్కొన్నారని చెప్పారు.కాగా రంగినేని శ్రీనివాస్ మరియు వారి కుటుంబ సభ్యులు కావాలనే రోడ్డును కబ్జా చేసి,నకిలీ చలాన్లను సృష్టించి మున్సిపాలిటీ ద్వారా అక్రమంగా హౌస్ నెంబర్,నకిలీ క్రమబద్ధీకరణ ఉత్తరువులను సృష్టించి కుటుంబ సభ్యులపై రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. ఎలాంటి చలాన్ రుసుములు చెల్లించలేదు,చలాన్ నెంబర్ నకిలిదే, ంవెన్యూ అధికారులు క్రమబద్ధీకరణ ఉత్తర్వులు నకిలీవి అని తేలిందని,రెవెన్యూ అధికారులు నకిలీవి అని నిర్ధారించారని తెలిపారు. అంతిమంగా,రంగినేని సూర్యప్రకాశ్,రంగినేని శ్రీనివాస్,రంగినేని స్వేత,జలగం అమూల్ కలసి పకడ్బందీగా పథకం వేసుకుని నకిలీ పత్రాలు సృష్టించి,ప్రజా రోడ్డును ఆక్రమించేందుకు కుట్ర పన్నారని పేర్కొంటూ చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారు కోరడంతో విచారణ జరిపి నలుగురిపై కేసు నమోదు చేసి ఇద్దరిని అరెస్టు చేసి,రిమాండ్ కు తరలించగా 14 రోజుల జ్యూడిషియల్ కస్టడీ విధించినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.ఈ కేసు దర్యాప్తులో కీలకపాత్ర పోషించిన ఆదిలాబాద్ ఒకటవ పట్టణ సీఐ బి సునీల్ కుమార్ మరియు రూరల్ సీఐ కె ఫణిదర్ ఈ పత్రిక సమావేశంలో పాల్గొన్నారు.

# పాయల్ శంకర్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో, తలనీలాలతో మొక్కు తీర్చుకున్న అభిమానులు



**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

ఒకటి కాదు,రెండు కాదు మూడు సార్లు సైతం ఓటమి చవిచూసినా,పట్టు వీడని విక్రమార్కుడిలా నాలుగో సారి పోటీ చేసి ఎమ్మెల్యే గా గెలుపొందిన తమ అభిమాన నేత పాయల్ శంకర్ స్వగ్రామమైన జైనథ్ మండలం,అడా గ్రామానికి చెందిన గ్రామస్తులు అభిమానం చాటుకున్నారు.తమ గ్రామానికి చెందిన పాయల్ శంకర్ గ్రామ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు.తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్యేగా గెలుపొందుతే శ్రీ వెంకటేశ్వర స్వామిని 150 మంది దర్శించుకుని, సామూహికంగా తలనీలాలను సమర్పి స్తామని గ్రామస్థులు ఎన్నికల సమయంలో మొక్కు కున్నారు.దీంతో ఎమ్మెల్యేగా గెలుపొందిన పాయల్ శంకర్ గారి పై ఉన్న అభిమానంతో గ్రామస్తులు తిరుపతికి వెళ్లి శ్రీ వేంకటేశ్వర స్వామికి తమ తలనీలాలను సమర్పించుకుని మొక్కు తీర్చుకున్నారు. ఈవిధంగా గ్రామ ప్రజలు తమ ఆనందాన్ని,ఆధ్యాత్మికంగా వ్యక్త పరిచారు.మొక్కు చెల్లించుకున్న గ్రామస్తులు బుధవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ను కలిశారు.దీంతో గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే తన ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం అందరితో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ తన రాజకీయ విజయంలో అడా గ్రామ ప్రజల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించగా గ్రామస్తులు, నియోజకవర్గ ప్రజల అండదండతో ఎమ్మెల్యే స్థాయికి ఎదగానని తెలిపారు. రాజకీయాల్లోనే కాకుండా ఏ ఇతర సమస్యలో నైనా తమ గ్రామస్తులు ఎల్లవేళలా అండగా నిలిచారని,ఇది తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందన్నారు.తన జీవితకాలం గ్రామస్తులకు అదిలాబాద్ ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

# రోడ్డుపక్కన పసికందు వదిలివేత

## అక్కున చేర్చుకున్న గ్రామస్థులు

**జనగామ,జూలై16(సమయజ్యోతి):**

జిల్లాలో ఓ దారుణ ఘటన చోటు-చేసుకుంది. కన్నపేగు బంధాన్ని తెంచుకుంటూ.. ఓ తల్లి రోడ్డు పక్కన పసికందును వదిలేసి వెళ్లిపోయింది. పసిబిడ్డ ఏడుపు విన్న స్థానికులు.. స్నానం పోసి అక్కున చేర్చుకున్నారు. పరిసర ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆ బిడ్డ తల్లిదండ్రులు కనిపించలేదు. దాంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ముక్కు పచ్చలారని పసికందును బహిరంగ ప్రదేశంలో వదిలేసిన ఘటన జనగామ జిల్లాలో ఇప్పుడు కలకలం సృష్టించింది. జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామంలో రోడ్డుపై గుర్తుతెలియని మహిళ పసికందును వదిలేసి వెళ్లింది. బుధవారం తెల్లవారుజామున పసిబిడ్డ ఏడుపు వినిపిస్తుండటంతో.. సమీపంలోని స్థానికులు నిద్ర లేచి చూశారు. అప్పుడే పుట్టిన మగ శిశువు రోడ్డుపై గుక్కపెట్టి ఏడుస్తున్నాడు. నడిరోడ్డుపై ముక్కు పచ్చలారని పసికందును చూసి స్థానికులు చలించిపోయారు. గ్రామంలోని ఒక వృద్ధురాలు చిన్నారిని చేరదీసి.. స్నానం చేయించింది. ఖిలాషాపురం గ్రామస్తులు పసిబిడ్డ తల్లిదండ్రుల కోసం చుట్టు-పక్కల అంతా వెతికినా లాభం లేకపోయింది. బిడ్డకు సంబంధించిన వారు ఎవరూ కనిపించకపోవడంతో గ్రామ పెద్దలు రఘునాథపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు. పసిబిడ్డ తల్లిదండ్రుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. చుట్టు-పక్కల వారా? లేదా దూరం ప్రాంతం నుంచి వచ్చి ఇక్కడ వదిలారా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మొత్తానికి ఈ ఘటన రఘునాథపల్లి మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# దరఖాస్తులు పరిశీలించాక కొత్త కార్డులు

## ఆన్‌లైన్‌లో పరిశీలన అయ్యాక జారీ

**నిజామాబాద్,జూలై16 (సమయజ్యోతి):**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డులు 771 జారీ కానున్నాయి. పాత వాటితో పాటు, కొత్త కార్డుల్లో అదనంగా 1,73,388 మంది సభ్యులను చేర్చారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి కొత్త కార్డులు జారీ చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇది నిరంతర పక్రియ. కొత్త కార్డుల పంపిణీ ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాల తర్వాత లబ్ధిదారులకు ఇస్తాం. ఇప్పటికే పత్రాలు వచ్చాయి. ఆన్‌లైన్‌లో వచ్చే అప్లికేషన్లను పరిశీలిస్తూ వెంటనే జారీ చేస్తున్నాం. ఇంకా జారీ చేస్తాం అని అన్నారు. నియోజకవర్గాల వారీగా మీటింగ్‌లు నిర్వహించి కార్డుల పంపిణీ చేసే అవకాశముందని అధికారులు పేర్కొంటున్నారు. దీనిపై ఉన్నతాధికారుల నుంచి సమాచారం రావాల్సి ఉందని చెబుతున్నారు. సీఎం సందేశంతో కూడిన లేఖలు ఇప్పటికే డీఎస్‌వో ఆఫీసులకు చేరాయి. కార్డులతోపాటు-, లబ్ధిదారుల సంఖ్య పెరిగిన దృష్ట్యా బియ్యం కోటా పెరగనుంది. ఈ నెలలో కొత్తగా జారీ అవుతున్న కార్డులు, కొత్త సభ్యులకు సెప్టెంబర్ నెలలో రేషన్ బియ్యం ఇస్తారు. ఇప్పటికే ఆగస్టు నెల వరకు 3 నెలల కోటాను జూన్ లోనే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కొత్త కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ సర్కార్ కొత్తగా రేషన్ కార్డులతో పాటు-, ఇది వరకు ఉన్న కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లు చేర్చే పక్రియ చేపట్టింది. గ్రామాలు, టౌన్‌లలో ప్రజా పాలన మీటింగ్‌లు నిర్వహించి అప్లికేషన్లు స్వీకరించారు. దీంతో పాటే మీసేవలో అప్లి కేషన్లు తీసుకున్నారు. గత కొన్ని నెల లుగా పాత రేషన్ కార్డుల్లో సభ్యులను చేర్చటం, కార్డుల జారీ పక్రియ నిర్వ హిస్తోంది. అప్లికేషన్లను వెరిఫికేషన్ చేసి అర్హులైన వారికి ఆన్ లైన్‌లో ఎంట్రీ చేసి కార్డులు ఇస్తారు. ఇప్పటికే కొత్త సభ్యులను పాత కార్డుల్లో చేర్చిన వారికి కూడా బియ్యం వచ్చాయి. చాలా మంది కొన్నేళ్లుగా రేషన్ కార్డుల కోసం, కొత్త సభ్యులను చేర్చటం కోసం మీసేవాతో పాటు, ఆఫీసుల్లో దరఖాస్తు చేసుకున్నారు. గ్రామాలకు వచ్చే ప్రజా ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్న వించారు. కలెక్టరేట్‌లో ప్రతి సోమ వారం నిర్వహించే ప్రజావాణిలో కూడా తమకు రేషన్ కార్డులు ఇప్పించాలని వినతి పత్రాలు ఇచ్చారు. కొత్త కార్డులను జారీ చేయడంతో పాటు-, మెంబర్లను చేర్చడం పై గత ప్రభుత్వం దృష్టి సారించలేదు. దీంతో ప్రతి జిల్లాలో వేలాది సంఖ్యలో అప్లికేషన్లు ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి.

# మహిళలకుస్వయం ఉపాధి పథకాలు

-కోటిమందిని కోటీశ్వరులు చేసే బాధ్యత-పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటుకు కృషి

-ఇందిరాశక్తి సంబరాల సభలో మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి,జూలై16(సమయజ్యోతి):**

మహిళలకు ఉపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. మహిళలను కోటీ శ్వరులు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. వారికి అన్ని విధాలుగా అండగా ఉండేలా కార్య క్రమాలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో ఏర్పాటు-చేసిన ఇందిరాశక్తి సంబరాల సభకు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎమ్మెల్యే విజయరమణరావుతో కలిసి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో మహిళా సంఘాల నుంచి 9 బస్సులను ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. గతంలో కొందరు పెద్దమనుషుల నుంచే ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకునేవారు. విద్యార్థుల యూనిఫాంలు కుట్టే పనులను మహిళా సంఘాలకే అప్పగించాం. సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు-, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసే అవకాశం కూడా మహిళలకే ఇచ్చాం. పెద్దపల్లిలో వీ హబ్ ఏర్పాటు- చేస్తాం. మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్ర ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం గురించి మాత్రమే ఆలోచించారు. రాష్ట్ర జలహక్కుల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ మేం రాజీపడేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఆడబిడ్డలు ఆశీర్వదిస్తేనే ఇల్లు అయినా, ప్రభుత్వం అయినా చల్లగా ఉంటు-ందన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా కష్టాల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం. ఏ వ్యాపారమైన మహిళలకే ఇవ్వాలని మంత్రి సీతక్క చెప్పారు. ఇల్లు ఇచ్చినా, రేషన్ కార్డు ఇచ్చినా మహిళల పేరు మీదే ఇవ్వాలంటున్నారు. రుణమాఫీ కింద రైతుల ఖాతాల్లో ఒకేసారి రూ.21వేల కోట్లు- వేశాం. రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ.9వేల కోట్లు వేశాం. తక్కువ ఇబ్బందులు, ఎక్కువ ఆదాయం వచ్చే పంటలను రైతులు ఎంచు కోవాలని సూచించారు. బీజేపీపై మంత్రి సీతక్క హాట్ కామెంట్స్ చేశారు. తాము బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తుంటే బీజేపీ జీర్ణించుకోలేక పోతోందన్నారు. బీసీల రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకమే అని ఫైర్ అయ్యారు. బీసీల సాధికారత కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో బీసీలకు రిజర్వేషన్లు రావాలన్నారు మంత్రి సీతక్క. ఈ సందర్భంగా తన శాఖ పరిధిలోని అంశాలపై, ఇతర ప్రభుత్వ పథకాలపై మాట్లాడారు. బడి పిల్లల యూనిఫార్మ్ ల ద్వారా మహిళ సంఘాలకు 30 కోట్లు- ఆదాయం వచ్చిందని తెలిపారు సీతక్క. తమ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాకుండా ఆ బస్సులకు ఓనర్లను కూడా చేస్తోందన్నారు. అంబానీ లాంటి కోటీశ్వర్లు నడిపే సోలార్ ప్లాంట్లు- కూడా మహిళ సంఘాలకు ఇస్తున్నామని వివరించారు.



# త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

-ఎంపిటిసి,జడ్పీటిసీ స్థానాల ఖరారు-రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు

-566 ఎంపీపీ, జడ్పీటీసీ, 5,773 ఎంపీటీసీ స్థానాలు

**హైదరాబాద్,జూలై16(సమయజ్యోతి):**

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో ప్రభుత్వం జడ్పీటీ-సీ, ఎంపీపీ, ఎంపీటీసీ, గ్రామ పంచాయతీ స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటన చేసింది .జడ్పీటీసీ, ఎంపీటీ-సీ స్థానాలను తెలంగాణ ప్రభుత్వం ఖరారు చేసింది. రాష్ట్రంలో మొత్తం 31 జడ్పీ స్థానాలు, 566 ఎంపీపీ, జడ్పీటీ-సీ స్థానాలు.. 5,773 ఎంపీటీసీ స్థానాలు ఉన్నట్లు- తెలిపింది. 12,778 గ్రామ పంచాయతీలు, 1.12 లక్షల వార్డులు ఉన్నట్లు- పేర్కొంది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పంచాయతీ రాజ్ శాఖ సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూఎన్సీలు, మండల పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూన్సీ స్థానాల సంఖ్యను ఖరారు చేసింది. మొత్తం 566 జడ్పీటీసీ, మండల ప్రజా పరిషత్ స్థానాలు, అలాగే 5,773 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమం చేసిందని చెప్పవచ్చు. ఈ స్థానాలు ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ఉన్నాయి. అయితే, ఈసారి జడ్పీటీ-సీ, ఎంపీపీ స్థానాల సంఖ్య 539 నుంచి 566కి పెరిగింది. ఇది 31 జిల్లా పరిషత్‌లలో నిర్వహించబడుతుంది. ఎంపీటీసీ స్థానాల సంఖ్య కూడా 5,817 నుంచి 5,773కి కొద్దిగా తగ్గింది.ఈ ఎన్నికలను ఆగస్టులో జడ్పీటీ-సీ, ఎంపీటీ-సీ స్థానాలకు, సెప్టెంబరులో గ్రామ పంచాయతీలకు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం రాష్ట్ర జనాభాలో 56 శాతం ఉన్న బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడానికి తీసుకున్న చర్యగా చెప్పవచ్చు. ఈ రిజర్వేషన్ విధానం కింద గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల యూనిట్లుగా, ఎంపీపీలు, జడ్పీటీ-సీలు జిల్లా యూనిట్లుగా, జడ్పీ చైర్పర్సన్‌లు రాష్ట్ర యూనిట్‌గా పరిగణించబడతాయి.

# బనకచర్లపై చర్చ జరగలేదని అంటారా ?

## సిఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీష్ రావు మండిపాటు

**హైదరాబాద్,జూలై16(సమయజ్యోతి):**

తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో మొదటి అంశమే బనకచర్ల అని భారత రాష్ట్ర సమితి నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. కానీ.. బనకచర్ల ప్రస్తావనే రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. ఆయన మాటలు, చేతలకు పొంతన ఉండదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. బనకచర్ల ప్రాజెక్టు, ఇతర అంశాల పరిష్కారానికే కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారని హరీష్ చెప్పారు. రాష్ట్రంలో భాజపా, తెదేపా రిమోట్ పాలన కొనసాగుతోంది. కమిటీ నిర్ణయాన్ని అంగీకరిస్తామని సీఎం రేవంత్ చెప్పడం సబబు కాదన్నారు. బనకచర్లపై కేంద్రం భేటీయే తప్పు.. సీఎం పాల్గొనడం మరో తప్పు. 4 కేంద్ర సంస్థలు తిరస్కరించిన ప్రతిపాదనపై సమావేశం ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రానికి ద్రోహం చేస్తూ సీఎం మరణశాసనం రాశారు. బేషరతుగా ఆయన క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# నిధులు రాహుల్‌కు.. నీళ్లు బాబుకు

## బూడిద తెలంగాణ ప్రజలకు

## ఎక్స్ వేదికగా కెటిఆర్ వ్యంగ్య విమర్శలు

**హైదరాబాద్,జూలై16(సమయజ్యోతి):**

న్యూఢిల్లీలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా బుధవారం స్పందించారు. ముసుగు వీడింది, నిజం తేటతెల్లమయ్యిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 48వ ఢిల్లీ పర్యటన గుట్టు రట్టయ్యిందని వ్యంగ్యంగా పేర్కొన్నారు. నిధులు రాహుల్ గాంధీకి, నీళ్లు చంద్రబాబుకి అన్నారు. తెలంగాణా వ్యతిరేకిని ముఖ్యమంత్రిగా గెలిపించినందుకు.. బూడిద తెలంగాణ ప్రజలకి! అని తెలిపారు. బనకచర్ల గురించి చర్చే రాలేదని బుకాయించి.... గురుదక్షిణగా గోదావరి జలాలను అప్పచెప్పడం కోసమా నువ్వు గద్దెనెక్కింది? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. జై తెలంగాణ అనడానికి ఉన్న సిగ్గు.... నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల హక్కులను చంద్రబాబుకి ధారపోయడానికి మాత్రం లేదా? అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ నిలదీశారు. కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో...ఈ రోజుతో తేలిపోయిందని స్పష్టం చేశారు. నీ గురువుపై విశ్వాసం చూపించడానికి.. తెలంగాణ విధ్వంసం కావలసిందేనా? అంటూ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకెందుకు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు? నిన్ను ఎన్నుకున్న పాపానికి.. చెరిపేయి సరిహద్దులు! అంటూ సీఎం రేవంత్ రెడ్డికి సూచించారు. తెలంగాణా మీద నీ అక్కసు చల్లారుతుందేమో! జై తెలంగాణా అనాల్సిన బాధ నీకు తప్పుతుందేమో!.. ఒక్క మాట గుర్తు పెట్టు-కో.. ఒక్క బొట్టు- నీరు అక్రమంగా అప్పజెప్పినా, మరో పోరాటం చూస్తావంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీ-ఆర్ ఘాటు-గా వ్యాఖ్యానించారు. ప్రాంతేతరుడు మోసం చేస్తే తరిమి, తరిమి కొడతాం! ప్రాంతం వాడు మోసం చేస్తే ఇక్కడే పాతి పెడతాం! తెలంగాణను పీక్కుతింటు-న్న రాబందుల పని తప్పక పడతామని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు.

# సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల గోల్‌మాల్

## నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,జూలై16(సమయజ్యోతి):**

తెలంగాణ సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల గోల్‌మాల్ వ్యవహారంలో జూబ్లీహిల్స్ పోలీసులు తాజాగా నలుగురిని అరెస్టు చేశారు. జోగుల నరేష్, వెంకటేశ్, వంశీ, ఓంకార్‌లను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. ప్రభుత్వం మారిన తర్వాత ఎవరూ సంప్రదించని 19 చెక్కుల సొమ్మును వీరు కాజేశారు. ఫోర్జరీ పత్రాలతో వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. నిందితుల్లో ఒకరైన జోగుల నరేశ్ మాజీ మంత్రి పేషీలో పనిచేసినట్లు తెలుస్తోంది. లబ్దిదారులకు చెందాల్సిన వీటిని వీరు తమ ఖాతాల్లోకి మళ్లించారు.

# ప్రభంజన్ మృతికి కెసిఆర్ సంతాపం

**హైదరాబాద్,జూలై16(సమయజ్యోతి):**

తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన మేధావి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మరణం పట్ల.. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టు మేధావిగా, యాక్టివిస్ట్‌గా ప్రభంజన్ యాదవ్ చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ఢిల్లీలో తాను చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రభంజన్ యాదవ్ ఉద్యమ నిబద్ధత గొప్పదని కేసీఆర్ అన్నారు. మహాత్మా ఫూలే, అంబేద్కర్ సామాజిక తాత్విక ఆలోచనా దృక్పథంతో, బీసీ కులాల హక్కులు, పురోగతి కోసం నిత్యం తపించే ప్రభంజన్ యాదవ్ మరణంతో తెలంగాణ ఒక గొప్ప తాత్వికున్ని, సామాజిక ఉద్యమకారున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. శోక తప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభంజన్ మృతికి కెటిఆర్, హరీష్ రావు, కవిత తదితరులు కూడా సంతాపం తెలిపారు.



# రాజకీయాల్లో రాజనాల లాంటి విలన్ జగన్



**పార్టీని బతికించుకునేందుకు డ్రామా కంపెనీ**

**కార్యాలయాన్నిమూసేసి స్టూడియో పెట్టుకుంటే మంచిది**

**పెట్టుబడులు రాకుండా లేఖలు రాసిందెవరో చెప్పలి**

**రఘురామను చిత్రహింసలు పెట్టింది మరిచారా**

**పోలీస్ అధికారులను జైలు పాలయ్యేలా చేసిందెవరు**

**జగన్ తీరుపై మండిపడ్డ టిడిపినేత నక్కా ఆనంద్ బాబు**

**అమరావతి,జూలై16(సమయజ్యోతి):**

జగన్ మోహన్ రెడ్డి మీడియాలో మాట్లాడిన తీరు చూస్తుంటే చూస్తుంటే.. పాత సినిమాల్లో విలన్ రాజనాల క్యారెక్టర్ గుర్తుకు వస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనందబాబు అన్నారు. చేయాల్సిన ఘోరాలన్నీ చేసేసి.. తాపీగా ఉండేలా నటించిన రాజనాలను తలదన్నేలా జగన్ నటిస్తున్నారంటూ ఎద్దేవా చేశారు. జగన్ మోహన్ రెడ్డి తన పార్టీ కార్యాలయాన్ని మూసేసి.. స్టూడియో పెట్టుకుంటే మంచిదంటూ హితవు పలికారు. ఈమేరకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై నక్కా ఆనందబాబు విరుచుకుపడ్డారు బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సినిమాల్లో చేసిన వాటిని అనుకరిస్తే తప్పేంటి అంటూ జగన్ అనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాల్లో చేసే హత్య, మానభంగాలు సమాజంలో చేసినా తప్పు లేదంటారా అంటూ టీడీపీ నేత కౌంటర్ ఇచ్చారు. వివేకం కూడా సినిమానే కదా..కోర్టుకు వెల్లి ఎందుకు ఆపావంటూ జగన్‌కు ఆనందబాబు సూటి ప్రశ్న వేశారు. రఘురామ కృష్ణం రాజును పోలీసులతో హింసించిన విషయం మరిచారా అంటూ మండిపడ్డారు. అప్పులు చేసింది చాలక.. ఇంకా విమర్శలు చేస్తున్నావా అంటూ చివాట్లు- పెట్టారు. 11 సీట్లు- ఇచ్చి ప్రజలు ఛీకొట్టినా.. ఇంకా సిగ్గు లేకుండా కామెంట్లు- చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. అవసాన దశలో ఉన్న పార్టీని బతికించు కోవాలనే ఆలోచనతోనే వైసీపీ అనే డ్రామా కంపెనీని జగన్ నడుపుతున్నారన్నారు. పోలీసుల మనోభావాలు దెబ్బతీసేలా జగన్ నిరంతరం మాట్లాడుతున్నారని.. ఓ డీఐజీని మాఫియా డాన్ అంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో చీటికి మాటికి ప్రెస్‌మీట్లు- పెట్టిన పోలీస్ అధికారుల సంఘం ప్రతినిధులు ఎందుకు సైలెంట్‌గా ఉంటున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. పోలీసులను జగన్ దూషిస్తుంటే.. పోలీస్ అధికారుల సంఘం స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడో 25వ ర్యాంక్‌లో ఉన్న అధికారిని డీజీపీని చేసి.. జగన్ తన పబ్బం గడుపుకున్నారని విరుచుకుపడ్డారు. పోలీసులను జగన్ తన రాజకీయ కక్షలకు వాడుకున్నారని ఆరోపించారు. జగన్‌ను నమ్ముకుంటే పోలీసులకు కారాగార వాసం దక్కిందని... పీఎస్సార్ ఆంజనేయులు వంటి వారు జైలుకు వెళ్లారని గుర్తు చేశారు. లోకేష్ సభలను.. పాద యాత్రను అడ్డుకోలేదా అని ప్రశ్నించారు. మాట్లాడే మైక్ లాక్కున్నారని.. నించున్న స్టూల్ గుంజేశారని అప్పటి సంఘటనలు గుర్తు చేశారు టీ-డీపీ నేత. చంద్ర బాబు ఇంటి గేటును తాళ్లతో కట్టి బయటకు రాకుండా చేసిన జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే జగన్ అజెండా అంటూ వ్యాఖ్యలు చేశారు. అమర్ రాజా బ్యాటరీ, లులు గ్రూపు, కాగ్నిజెంట్ కంపెనీలే కాదు.. చివరకు డ్రాయర్ల కంపెనీని కూడా జగన్ తరిమేశారంటూ ఫైర్ అయ్యారు. జగన్ పనికి మాలిన వాడని... ప్రజా జీవితానికి పనికి రాడని ఏపీ ప్రజలు తీర్పు ఇచ్చారని నక్కా ఆనంద బాబు పేర్కొన్నారు.నా బీసీలు.. నా ఎస్సీలని జగన్ అన్నారని.. వారెవరూ జగన్‌కు ఓటేయలేదన్నారు. బీసీలను బానిసలుగా.. ఎస్సీలను అంటరానివారిగా చూశారని వ్యాఖ్యలు చేశారు. బడుగులపై జగన్ హయాంలో దమనకాండ జరిగిందని తెలిపారు. సొంత సామాజిక వర్గం అయితే గుమ్మం లోపలికి.. వేరే వాళ్లు అయితే తన ముందు చెప్పులు కూడా వేసుకోకూడదన్నట్టు- జగన్ వ్యవహరించారని దుయ్యబట్టారు. దొంగ కేసులు ఎలా పెట్టించాలో.. జగన్‌కు తెలిసినంతగా ఎవరి-కై-నా తెలుసా అని నిలదీశారు. గత ప్రభుత్వంలో జగన్ తన సొంత పార్టీ ఎంపీని అరెస్ట్ చేయించి.. చితకబాదించారని.. ఎంపీని నాలుగున్నరేళ్లు నియోజకవర్గానికి రానివ్వకుండా జగన్ అడ్డుకున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం జగన్ సభలకు వచ్చేది జనం కాదని.. సైకో బ్యాచ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ముందు కూడా సిద్ధం సిద్ధం అని సభలకు జనాన్ని తెచ్చారని.. ఆ సభలకు వచ్చిన వారు జగన్‌ను ఇంటికి పంపడానికి సిద్ధమని చెప్పారని.. అదే రుజువు అయిందని టీడీపీ నేత చెప్పారు. కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధరలు వస్తున్నాయంటూ చెప్పడం మరో బూటకపు మాట అంటూ కొట్టిపారేశారు. కర్ణాటకలో మామిడికి ఎక్కువ ధర ఉంటే.. తమ దగ్గరున్న మామిడి పంటను కొనుగోలు చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి.. ఏపీ సీఎం చంద్రబాబుకు ఎందుకు లేఖ రాస్తారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం కఠినంగా ఉంటే.. జగన్ ఇన్ని పర్యటనలు చేయగలరా అని నిలదీశారు. 'జగన్ హయాంలో మమ్మల్ని రోడ్డెక్కనిచ్చారా..? పవన్ కళ్యాణ్‌ను రాష్ట్రంలోకి రాకుండానే అడ్డుకున్నారు. చంద్రబాబు మొదలుకుని అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, చింతమనేని, ధూళిపాళ్ల నరేంద్ర వంటి వారిని చాలా మందిని అరెస్ట్ చేయించారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు పబ్జీ ఆడుకున్నారని.. ఇప్పుడు కూడా ఆ పని చేస్తే.. జగన్‌కున్న ఫ్రస్ట్రేషన్ తగ్గుతుందంటూ సెటైర్ విసిరారు. బెట్టింగ్ మాఫియాను, బ్లేడ్ బ్యాచ్‌ను పరామర్శించేందుకు వెళున్నారని.. జగన్ దొంగ పరామర్శ యాత్రలను ప్రజలు చూస్తున్నారన్నారు.

# తెలుగు రాష్ట్రాల జలవివాదాలకు చెక్

**-ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటుకు అంగీకారం-సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ**

**-ఇచ్చిపుచ్చుకునే వాతవరంలో చర్చలు జరిగాయన్న నిమ్మల**



**న్యూఢిల్లీ,జూలై16(సమయజ్యోతి):**

తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదాల పరిష్కారానికి అడుగు పడింది. చర్చల ద్వారా పరిష్కరించుకోవడంతో పాటు కమిటీ ఏర్పాటు చేసి ముందుకు సాగాలని నిర్ణయించారు. కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగిన భేటీ సుహృద్భావ వాతావరణంలో జరిగింది.. జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది.. ఈ సమావేశానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి.. నీటిపారుదల శాఖ మంత్రులు నిమ్మల రామానాయుడు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు.. గోదావరి, కృష్ణా జలాల వినియోగం, ప్రాజెక్టుల నిర్మాణాలపై చర్చ సాగింది.. గంటన్నరపాటు సాగిన ఈ భేటీ ముగిసిన తర్వాత ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. సమావేశంలో జరిగిన చర్చలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.. ఇచ్చిపుచ్చుకునే వాతావరణంలో చర్చలు జరిగాయని తెలిపారు మంత్రి నిమ్మల.. తెలుగు ప్రజలంతా ఒక్కటే అనే స్ఫూర్తితో ఈ రోజు చర్చలు జరిగాయి. మూడు అంశాలపై నిర్ణయాలు జరిగాయి.. రిజర్వాయర్ల ద్వారా బయటకు వెళ్లే నీటిని లెక్కలు వేసేందుకు టెలిమెట్రీ వ్యవస్థలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.. శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు ప్రజల ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్.. శ్రీశైలం ప్రాజెక్ట్ కు మరమ్మత్తులు సత్వరమే చేపట్టాలని నిర్ణయించారు.. గోదావరి నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం హైదరాబాద్ లో, కృష్ణా నదీ నిర్వహణ బోర్డు కార్యాలయం అమరావతిలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్టు- పేర్కొన్నారు నిమ్మల రామానాయుడు.. ఇక, తెలంగాణ ప్రస్తావించిన పలు అంశాల్లో సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయి.. కాబట్టి, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం నేతృత్వంలో ఇరు రాష్ట్రాలకు చెందిన సాంకేతిక నిపుణులు, పాలనా పరమైన అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ- ఏర్పాటు- చేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. బనకచర్ల ప్రాజెక్ట్ తో పాటు, ఇతర అన్ని అంశాలను కూడా ఈ ప్రత్యేక కమిటీ- పరిశీలించి నిర్ణయాలు తీసుకుంటుంది. జాప్యం లేకుండా, వచ్చే సోమవారం కల్లా ఈ కమిటీ- ఏర్పాటు- చేయాలని కూడా నిర్ణయం తీసుకున్నట్టు- తెలిపారు. తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాలపై నిపుణులతో కమిటీ- ఏర్పాటు- చేస్తామని కేంద్రం జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ స్పష్టం చేశారని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ కమిటీని సోమవారం లోపు ఏర్పాటు చేస్తామన్నారన్నారు. ఈ కమిటీలో కేంద్ర, రాష్ట్రాల నిపుణులు ఉంటారని చెప్పారన్నారు. ఈ సమావేశం ఆహ్లాదకర వాతావరణంలో జరిగిందన్నారు. ఇరు రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో చర్చలు జరిగాయని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆ క్రమంలో శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులు, రక్షణ చర్యలపై ఈ సందర్భంగా చర్చించామన్నారు. నిపుణుల కమిటీ- నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి స్పష్టం చేశారని పేర్కొన్నారు. కృష్ణా నది బోర్డు అమరావతి లో ఉండేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే గోదావరి బోర్డు తెలంగాణలో ఏర్పాటు- చేసేలా నిర్ణయించామని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్ట్ మరమ్మతులు చేసేందుకు ఏపీ అంగీకారించిదన్నారు. అలాగే -టె-లిమెట్రీ- ఏర్పాటు-కు సైతం అంగీకరించామని మంత్రి నిమ్మల వివరించారు. తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై సుమారు గంటన్నర పాటు- ఈ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో పోలవరం- బనకచర్ల ప్రాజెక్ట్ ఆవశ్యతను సీఎం చంద్రబాబు వివరించినట్లు- తెలుస్తుంది. గోదావరి నుంచి సముద్రంలోకి ఏటా 2 వేల నుంచి 3 వేల టీ-ఎంసీల నీరు సముద్రంలో కలుస్తాయని తెలిపారు. ఈ నీటిని బనకచర్ల ద్వారా రాయలసీమకు మళ్లిస్తే ఆ ప్రాంతానికి లబ్ది చేకూరుతోందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోదాహరణగా ఈ భేటీలో వివరించారని సమాచారం. అలాగే అందుకు సంబంధించిన సమగ్ర వివరాలను సైతం కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు ఆయన అందజేశారు. ఏ ఒక్క రాష్ట్రానికి ఇబ్బంది కలిగించకుండా.. సముద్రంలోకి వెళ్లే గోదావరి మిగులు జలాలను మాత్రమే వినియోగించు కోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేసినట్లు- తెలుస్తుంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండాలోని 13 అంశాలపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆ ప్రాజెక్టల విషయంలో సీఎం చంద్రబాబు ఎటువంటి అభ్యంతరం తెలపలేదని తెలుస్తుంది.

# మసాల్చీల దినసరి వేతనం 570కి పెంపు

## మైనారిటీ- సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి,జూలై16(సమయజ్యోతి):**

రాష్ట్రంలోని వివిధ కోర్టులలో దినసరి వేతనంతో పనిచేస్తున్న మసాల్చీల దినసరి వేతనాన్ని రూ.300 నుండి రూ.570కి పెంచినట్లు- రాష్ట్ర న్యాయ మైనారిటీ- సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టుల ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచడం, చిన్న చిన్న సహాయక పనులు చేసే వారు (మసాల్చిలు గా పిలువ బడుతున్నారు) దీర్ఘకాలికంగా ఎదుర్కొంటు-న్న వేతన సమస్యను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించినట్లు- మంత్రి తెలిపారు.ఇప్పటివరకు రోజుకు ఇస్తున్న రూ.300 వేతనాన్ని రూ.570 కి పెంచడమే కాకుండా వేతనాన్ని నెలలో 26 రోజుల వరకు వర్తింపచేస్తున్నట్లు- న్యాయ శాఖ మంత్రి ఫరూక్ తెలిపారు. మసాల్చీలు ఇకనుండి నెలకు దాదాపు రూ.14,820 వరకు వేతనం పొందుతారని వెల్లడించారు. రోజువారి వేతనం చెల్లింపు సమస్యను పరిష్కరించి వేతనాన్ని పెంచి నెలలో 26 రోజులకు వర్తింపజేయడం పట్ల మసాల్చీలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు మసాల్చిలు ధన్యవాదాలు తెలిపారు.

# ఏలూరు తివాచీ పరిశ్రమను ఆదుకోండి

## ప్రొత్సాహం అందించాలని మంత్రికి వినతి

**ఏలూరు,జూలై16(సమయజ్యోతి):**

ఏలూరు నగరానికి ప్రసిద్ధి చెందిన తివాచి పరిశ్రమకు తగిన ప్రోత్సాహం అందించి తివాచి పరిశ్రమ అభివృద్ధికి ఆదుకోవాలని ఏలూరు కార్పెట్ సంస్థకు చెందిన ప్రతినిధులు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ని కోరారు. ఏలూరు కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో బుధవారం పీ4 కార్యక్రమం అనంతరం విజయవాడ బయలుదేరుతున్న మంత్రి మనోహర్ ని ఏలూరు కార్పెట్ సంస్థకు చెందిన మహమ్మద్ ఇంతియాజ్ అహమ్మద్ తన సంస్థ ద్వారా నేసిన తివాచీలను మంత్రి మనోహర్ కి చూపించారు. తివాచి పరిశ్రమకు ఏలూరు నగరం పెట్టింది పేరని, ప్రస్తుతం తివాచి పరిశ్రమ అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటుందని, ఏలూరులోని తివాచి పరిశ్రమకు పూర్వవైభవం వచ్చేలా తోడ్పాటు- అందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై మంత్రి మనోహర్ సానుకూలంగా స్పందిస్తూ పరిశీలిస్తానని ఇంతియాజ్ అహమ్మద్ కు తెలియజేసారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సుబ్రమణ్యేశ్వర రావు, ప్రభృతులు పాల్గొన్నారు

# న్యాయ సేవలపై ప్రజలను అవగాహన

## ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలి

## అవగాహనా ర్యాలీని ప్రారంభించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**ఏలూరు,జూలై16(సమయజ్యోతి):**

న్యాయ సేవలపై ప్రజలను అవగాహన కల్పించడంలో ప్రతి పౌరుడు బాధ్యత తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి అన్నారు జిల్లా కోర్టు ప్రాంగణము నుండి బుధవారం బైక్ ర్యాలీని శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మధ్యవర్తిత్వము ద్వారా కేసుల పరిష్కారంపై వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజలను అవగాహన కలిగిస్తున్నామని,అందులో భాగంగా బుధవారం జిల్లా కోర్టు ప్రాంగణము నుండి బైక్ ర్యాలీని నిర్వహించా మని తెలిపారు. మధ్యవర్తిత్వం-దేశం కోసం త్వరితగతిన కేసులు పరిష్కారానికి సమష్టిగా కృషి చేద్దామన్నారు. మధ్యవర్తిత్వం, వల్ల సత్వర ప్రయోజనం సమకూరుతుందని, ఖర్చులేనిది సామరస్య పూర్వక పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కొత్త పరిష్కారాలను -నివారణ మార్గాలు అందిస్తుందని, మధ్యవర్తిత్వ పక్రియ రహస్యంగా ఉంచబడుతుందని తెలిపారు. ఏరకమైన ఆంక్షలు లేనటు-వంటిది, కక్షిదారులే నిర్ణయ కర్తలుగా ఉండేది, మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించిన వ్యాజ్యాలలో న్యాయస్థానాలకు చెల్లించిన రుసుము తిరిగి చెల్లించ బడుతుందని అన్నారు.అలాగే ఇరుపక్షాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతాయని కావున ఈ మధ్యవర్తిత్వాన్ని ఉపయోగించు కోవాలని సూచించారు.న్యాయ సేవాధికార సంస్థలు అందించే ఉచిత న్యాయ సేవలుపైన విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,న్యాయవాదులు, ప్యానల్ లాయర్లు,పారా లీగల్ వాలంటీ-ర్లు నిరంతరం కృషి చేస్తున్నారని వీరితోపాటు- విద్యావంతులైన పౌరులు మారుమూల గ్రామాలలోని ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఉచిత న్యాయ సేవలతో పాటు ప్రభుత్వం అందించే పథకాలను పొందటంలో అర్హులైన మరియు అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించు కోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్.శ్రీదేవి తెలియజేశారు. కార్యక్రమంలో ఏడవ అదనపు జిల్లా జడ్జి వై.శ్రీనివాసరావు, ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి ఐ.శ్రీనివాస మూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కె.కె.వి బులికృష్ణ, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.రఘునాథ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కోనె సీతారాం,ప్రభుత్వ న్యాయవాది బి.జె.రెడ్డి, ప్యానల్ లాయర్లు, న్యాయవాదులు,సిబ్బంది, పారా లీగల్ వాలంటీ-ర్లు,సోషల్ వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.



# ఖేలో ఇండియా నిధులివ్వండి

## కేంద్రమంత్రికి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి

**న్యూఢిల్లీ,జూలై16(సమయజ్యోతి):**

ఖేలో ఇండియా నిధులివ్వాలంటూ .... కేంద్ర మంత్రి మన్‌సుఖ్ మాండవీయకు ఎపి సిఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన రెండో రోజు కొనసాగింది. బుధవారం కేంద్ర మంత్రి మన్ సుఖ్ మాండవీయను రామ్మోహన్ నాయుడు తో కలసి చంద్రబాబు కలిశారు. అమ రావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో బ్యాడ్మిం టన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు-కు సహకరించాలని కోరారు. అమరావతిలో జాతీయ జల క్రీడల శిక్షణ హబ్ ఏర్పాటు-కు అవకాశం ఉందని, కృష్ణా నదీ తీరంలో వాటర్ స్పోర్ట్స్ శిక్షణా కేంద్రాల ఏర్పాటు-కు అవకా శాలున్నాయని, తిరుపతి, రాజ మహేంద్రవరం, కాకినాడ, నరసరావుపేటలో ఖేలో ఇండియా కింద నిధులిచ్చి మౌలిక సదుపాయాలను కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.





# తప్పుడు కేసులకు లెక్క తేలుస్తాం



## కేసులకు భయపడేది లేనేలేదు

- -వడ్డీతో సహా చెల్లించడంఖాయం
- -ఈ ప్రభుత్వం మహా అయితే మూడేళ్లు ఉంటుంది
- -రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితి
- -కావాలనే తన పర్యటనలో రెచ్చగొట్టే చర్యలు
- -చేసిన అప్పులకు చంద్రాబు లెక్కలు చెప్పాలి
- -మీడియా సమావేశంలో మండిపడ్డ జగన్

**అమరావతి,జూలై16(సమయజ్యోతి):**

తమపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా.. భయపడేది లేదు, ప్రజల తరఫున పోరాటం ఆగేది లేదు అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తెలిపారు. పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం అని వార్నింగ్ ఇచ్చారు. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు

ఉంటుందని, ఆ తర్వాత అన్నీ చెల్లిస్తామని హెచ్చరించారు. రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారని తమపై అభాండాలేశారని, సీఎం చంద్రబాబు ఏడాదిలోనే రూ.లక్షా 75 వేల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఎవరికీ ఏ స్కీమ్ ఇచ్చింది లేదు అని, మరి ఎవరి జేబుల్లోకి డబ్బులు వెళ్లాయో తెలియదన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా తప్పు తెలుసుకో అని, ఆలోచన మార్చుకో అని వైఎస్ జగన్ సూచించారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ... '18 వేల కోట్లు- ప్రజలపై విద్యుత్ భారం మోపారు. ఏం పెరిగినా ఎవరూ మాట్లాడకూడదు, పెరిగిన బ్రతుకు భారం గురించి ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారు. నాణ్యత లేని పనులు జరిగినా.. ఒక్క రూపాయికే భూములు ఇస్తున్నా ప్రశ్నించకూడదు. మేం మంచి జరిగేలా పీపీఏలు చేసుకున్నా.. ఇవాళ 4.60 రూపాయలకు పీపీఏ చేసుకున్నా అడగకూడదు. ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా భయపడేది లేదు, ఆగేది లేదు. చంద్రబాబు పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం. మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుంది. ఆ తర్వాత అన్నీ చెల్లిస్తాం అని హెచ్చరించారు. ఇండో సోల్ కంపెనీకి గతంలో చేవూరు, రావూరులో ఇచ్చాం. అక్కడ రైతులు సంతోషంగానే భూములు ఇచ్చారు. వాళ్ల కోసం సేకరించిన భూములు వాళ్లకు ఇవ్వలేదు. అక్కడ వాళ్లకు పొగపెట్టి కరేడు పొమ్మన్నారు. రెండు పంటలు పండే భూములు ఇవ్వటానికి రైతులు ఇష్టంగా లేరు. బీపీసీఎల్ ల్యాండ్ ఇవ్వాలనుకుంటే మరోచోట ఇవ్వొచ్చు కదా. కృష్ణపట్నం పోర్టులో రామోజీరావు బంధువులకు 10 వేల ఎకరాలు భూమి ఉంది. ప్రకాశం జిల్లాలో కూడా చాలా భూమి అందు బాటులో ఉంది. ఫ్యాక్టరీలు రావాలనా లేదా వద్దనా? మీరు ఇదంతా చేస్తున్నారు. అనేక ఫ్యాక్టరీల యాజమాన్యాలు వీరి దెబ్బకు వెళ్లిపోతున్నారు. బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి సొమ్ము చేసుకోవాలని ఇదంతా చేస్తున్నారని జగన్ మండిపడ్డారు. గతంలో మెరుగైన పోలీసింగ్ ఉండేది. ఎవరి మీద వివక్ష చూపించకుండా సమస్యల పరిష్కారం జరిగేది. ఇవాళ పోలీస్ అధికారులు చంద్రబాబు మాట వినకపోతే.. డీజీ స్థాయి అధికారి అయినా తప్పుడు కేసులు పెట్టి అరెస్ట్ చేశారు. పీవీ ఆంజనేయులు, సునీల్ కుమార్, సంజయ్ కుమార్, కాంతి రాణా టాటా, విశాల్ గున్నీ లాంటి అధికారులను వేధిస్తున్నారు. చాలా మంది పోలీస్ అధికారులకు అసలు పోస్టింగ్ లు లేవు. 8 మంది డీఎస్పీ లు సస్పెండ్, 80 మంది ఇన్స్పెక్టర్లు, వందల మంది కానిస్టేబుళ్లు పోస్టింగులు లేకుండా ఉన్నారు. ఏపీ డీఐజీ ఒక మాఫియా డాన్. ఒక నియోజకవర్గంలో ఏ పరిశ్రమ నడపాలన్నా ఎమ్మెల్యేకి కట్టే కప్పం కాకుండా పోలీసులు వసూలు చేస్తున్నారు. సగం వీళ్లు, మిగతా సగం పెద్దబాబు, చిన్నబాబుకు పంపిస్తున్నారు. ఇవన్నీ చూసి కొందరు ఐపీఎస్ అధికారులు రాజీనామాలు చేసి వెళ్లిపోతున్నారు. సిద్ధార్థ్ కౌశల్ లాంటి యువ అధికారి వేధింపుల వల్లే రాష్ట్రాన్ని, ఉద్యోగాన్ని వదిలి వెళ్లిపోతున్నారు. డీఐజీలతో వసూళ్లు చేయించి మొత్తం తమ దగ్గరకు తెప్పించుకుంటున్నారు. చంద్రబాబు ఇన్నాళ్లు రాజకీయాలు ఎలా చేశారు?. రాజకీయ పార్టీల హక్కులు ఆయనకు తెలియవా?. ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు రాజకీయ పార్టీలకు లేదా?. రాష్ట్రంలో ప్రత్యేక పరిస్థితులకు గుడివాడ ఘటన అద్దం పడుతుంది. జెడ్పీ చైర్మన్ హారికపై టీడీపీ సైకోలు కర్రలతో, రాళ్ళతో దాడి చేసిన ఘటన. ఆమె చేసిన తప్పేంటి అని అడుగుతున్నా?. ఆమెపై ఎందుకు దాడి చేశారు, దుర్భాషలాడారో కూటమి నేతలు చెప్పాలి. చంద్రబాబును ప్రశ్నించే కార్యక్రమాన్ని ఏర్పాటు- చేస్తే అక్కడకు వెళ్తుంది.. తప్పేంటి?. సాయంత్రం ఐదు గంటలకు మొదలైతే 6.30 వరకు దాడి ఘటన కొనసాగింది. తిడుతూ.. కొడుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వం, పోలీసులు తీరుపై జగన్ హాట్ కామెంట్స్ చేశారు. ఎపిలో రాజ్యాంగ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోచేతి నీళ్లు తాగే అధికారులను అవినీతిలో భాగం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. చంద్రబాబు మాట వినకుంటే తప్పుడు కేసులు పెట్టి పోలీస్ అధికారులను వేధిస్తున్నారని మండిపడ్డారు. తన మాట వినని పోలీస్ అధికారులు సస్పెండ్ చేయడం లేదా విఆర్‌కు పంపించడం జరుగు తుందని జగన్ విమర్శలు గుప్పించారు. తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తన సొంత ఇంటికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. హైకోర్టు ఆదేశాలున్నా.. పోలీసులు అడ్డుతగులుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యే గా పనిచేసిన నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిపై పచ్చ సైకోలు.. అదీ పోలీసుల సమక్షంలోనే దాడికి ప్రయత్నిం చారని, బీహార్‌లో ఉన్నామా ? ఆటవిక రాజ్యంలో ఉన్నామా ? చంద్రబాబు తనను తాను ప్రశ్నించుకోవాలి అని అన్నారు. చంద్రబాబు ఏం మంచి చేశారని జనం వస్తారు ? అని ప్రశ్నించారు. పాలకుల తప్పిదం వల్లే మామిడి రైతులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. మామిడి రైతులకు తాను సంఘీభావం తెలపడం తప్పా ? అని అడిగారు. ఎల్లో పేపర్లు.. టిష్యూ పేపర్లకు కూడా తక్కువేనని ఎద్దేవా చేశారు. బంగారుపాళ్యంలోనూ కేసులు పెట్టి.. అరెస్టులు చేశారని అన్నారు. రాష్ట్రంలో దిగజారిపోయిన పరిస్థితులు ఉన్నాయని ధ్వజమెత్తారు. సినిమా డైలాగులు చెప్పినా.. పోస్టర్లు ప్రదర్శించినా కేసులేనన్నారు. సినిమా డైలాగులు చెబితే చంద్రబాబుకి వచ్చిన నష్టమేంటి ? అని ప్రశ్నించారు. బాలకృష్ణ, పవన్ సినిమల్లో ఇంతకంటే దారుణమైన డైలాగులే ఉంటున్నాయి.. మరి వాటి సంగతి ఏంటని ప్రశ్నించారు. చంద్రబాబు ప్రతీ ఆలోచనా కుట్రేనని ఆరోపించారు. రైతులకు తోడుగా నిలిస్తే తమపై కేసులు పెట్టారు అని చెప్పారు. తమ వాళ్లను తాము పరామర్శించినా కేసులు పెడుతున్నారు అని నిప్పులుచెరిగారు. కావాలనే తన సెక్యూరిటీని తగ్గించారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తన పర్యటనల్లోనూ ఉద్దేశపూర్వకంగానే ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారని విమర్శిం చారు. తన పర్యటనలు అయ్యాక తప్పుడు కేసులు పెడుతున్నారు అని చెప్పారు. చంద్రబాబు ఆదేశాలతోనే పోలీసులు తమకు సహకరించలేదు అని జగన్ అన్నారు. రైతులు సమన్వయంతో ఉంటు న్నారు కాబట్టే పరిస్థితి చేజారిపోవడంలేదు అని చెప్పారు. నిజంగా 50 వేలమంది 40 మంది మీద పడి ఉంటే పరిస్థితి ఏంటి ? అని అడిగారు. పోలీసులు ఉంటోంది తన పర్యటనల్లో భద్రత కలిపించేందుకు కాదు అని, తన కార్యక్రమానికి ఎవరూ రాకుండా ఉండేందుకు పోలీసులు.. ఇది ఆశ్చర్యం కలిగించే విషయం అని ఆరోపించారు. చంద్రబాబు ఈ విషయమై అడుగుతున్నా.. ప్రజాస్వామ్యంలో ఉన్నామా?.. ఇంకా ఎక్కడైనా ఉన్నామా అని జగన్ ప్రశ్నలు సంధించారు.

# ఆయకట్టుకు నీళ్లివ్వకుండా రాజకీయాలు

## చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు

## ఎంపి వైఎస్ అవినాశ్ రెడ్డి విమర్శలు

**కడప,జూలై16(సమయజ్యోతి):**

చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళు ఉన్న ఆయకట్టు- చెరువులకు నీళు వదలడం లేదని, దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని కడప పార్లమెంటు- సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారంపులివెందుల ఆర్డిఓ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి, భూమయ్యగారి పల్లి చెరువులకు నీళ్లు వదలమని అధికారులను అడిగితే మోటర్లు పనిచేయలేదని ఒకసారి, ట్రాన్స్ఫర్లు పని చేయలేదని మరోసారి సాకులు చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని ఆయన ఆరోపించారు. 'మరమ్మతులు మేము చేపిస్తామంటే చేయనివ్వరు, వాళ్లు చేయరు' అని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పులివెందులను హార్టికల్చర్ హబ్ అని చెప్తున్నా అధికారులు మాత్రం చెరువులకు నీళ్లు వదలడం లేదన్నారు. రైతులు సాగునీరు కోసం బోర్లు వేసుకుని లక్షల రూపాయలు ఖర్చు పెట్టు-కుంటు-న్నారన్నారు. ఇప్పటి-కై-నా అధికారులు నిద్ర మేల్కొని చెరువులకు నీళ్లు నింపాలని ఆయన కోరారు. ఇరిగేషన్ కార్యాలయనికి వెళ్లి సంబంధిత అధికారులతో మాట్లాడారు. అలాగే పులివెందుల మున్సిపాలిటీ- పరిధిలో హౌసింగ్ నిర్మాణ పనులపై డిఇ వాసుదేవ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కిషోర్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు గంగాధర్ రెడ్డి, బలరామిరెడ్డి, సాంబశివారెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.





# తిరుమలలో ఘనంగా ఆణివార ఆస్థానం

## సర్వభూపాల వాహనంపై మలయప్పస్వామి వేంచేపు

**తిరుమల,జూలై16(సమయజ్యోతి):**



తిరుమలలో ఆణివార ఆస్థానం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మలయప్పస్వామి వారు ఉభయదేవేరులతో సర్వభూపాల వాహనంపై వేంచేశారు. మరో పల్లకిలో సర్వ సైన్యాధ్యక్షుడు విష్వక్సేనులు దక్షిణ అభిముఖంగా వేంచేశారు. ఉత్సవ మూర్తులతో పాటు- మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేశారు. జీయర్లు ఊరేగింపుగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. సాయంత్రం పుష్పపల్లకి వాహనంపై మలయప్పస్వామి ఊరేగనున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం సౌరమానం ప్రకారం దక్షిణాయన పుణ్యకాలంలో కర్కాటక సంక్రాంతినాడు ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తారు. సౌరమానాన్ని అనుసరించే తమిళుల కాలమానం ప్రకారం ఆణిమాసం చివరి రోజున నిర్వహించే కొలువు కావడంతో ఆణివార ఆస్థానం అని పేరు. పూర్వం ఈ ఆణివార ఆస్థానం పర్వదినంనాటి నుంచి తితిదే వారి ఆదాయ వ్యయాలు, నిల్వలు తదితర వార్షిక లెక్కలు ప్రారంభమయ్యేవి. తితిదే ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత వార్షిక బడ్జెట్‌ను మార్చి-ఏప్రిల్ నెలలకు మార్చారు. ఇకపోతే తిరుమల శ్రీవారి ఆలయంలో సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు. సంవత్సరంలో నాలుగుసార్లు అనగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలు కొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు-, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంచేశారు

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ



టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఇప్పటికే టీ20, టెస్టులకు రిటైర్మెంట్ ఇచ్చినా, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్?లో సత్తా చాటాడు. ఐసీసీ ఆల్?టైమ్ టీ20 ర్యాంకింగ్స్?ను బుధవారం అప్డేట్ చేసింది. విరాట్? టీ20 రేటింగ్స్?ను ఐసీసీ 897 రేటింగ్ పాయింట్స్ నుంచి 909కి పెంచింది. దీంతో విరాట్ అరుదైన ఘనత సాధించాడు.విరాట్ కెరీర్?లో టెస్టుల్లో 937, వన్డేల్లో 911 అత్యుత్తమ రేటింగ్స్. తాజాగా టీ 20 ఫార్మాట్?లోనూ 900 మార్క్ క్రాస్ అయ్యాడు. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్??లో మూడు ఫార్మాట్?లోనూ 900ం రేటింగ్స్ సాధించిన భారత ఏకైక ప్లేయర్?గా విరాట్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఇక ఆల్టైమ్ టీ20 ర్యాంకింగ్స్లో ఇంగ్లాండ్ ప్లేయర్ డేవిడ్ మలన్ 919 రేటింగ్ పాయింట్లతో టాప్?లో కొనసాగుతున్నాడు. ఆ తర్వాత స్థానాల్లో 909 రేటింగ్స్?తో విరాట్, సూర్యకుమార్ యాదవ్ ఉన్నారు. కాగా, 2024 వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత విరాట్ కోహ్లీ పొట్టి ఫార్మాట్?కు రిటైర్మెంట్ ప్రకటించాడు. కెరీర్?లో 125 టీ20 మ్యాచ్?ల్లో 137.04 స్ట్రైక్‌రేట్‌తో 4,188 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 38 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే విరాట్ గతంలో 2017, 2018లో ఐసీసీ క్రికెటర్ ఆఫ్ ది ఇయర్ అవార్డుకు ఎంపికయ్యాడు.ఇక ఐసీసీ బుధవారం రిలీజ్ చేసిన తాజా ర్యాంకింగ్స్?లో ఇంగ్లాండ్ బ్యాటర్ జో రూట్ (888) మళ్లీ టాప్ ప్లేస్?కు చేరుకున్నాడు. టీమ్ఇండియా యంగ్ ప్లేయర్లు యశస్వి జైస్వాల్ (801 రేటింగ్స్) ఒక స్థానం కోల్పోయి ఐదో ప్లేస్?లో కొనసాగుతున్నాడు. పంత్ (779 రేటింగ్స్) 8వ, కెప్టెన్ శుభ్?మన్ గిల్ (765 రేటింగ్స్) 9వ ప్లేస్?ల్లో ఉన్నారు. మరోవైపు, బౌలింగ్ విభాగంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 901 రేటింగ్స్?తో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. రెండో స్థానంలో ఉన్న కగిసో రబాడ (851 రేటింగ్స్) బుమ్రాకు మధ్య 50 పాయింట్ల తేడా ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన పింక్ బాల్ టెస్టులో హ్యాట్రిక్ సహా ఆరు వికెట్లు తీసిన ఆసీస్ పేసర్ స్కాట్ బోలాండ్ ఆరు స్థానాలు ఎగబాకాడు. ఈ క్రమంలో బోలాండ్ ఆరో స్థానంలో నిలిచి కెరీర్‌లో బెస్ట్ ర్యాంకు అందుకున్నాడు. ఆస్ట్రేలియా బౌలర్లు పాట్ కమిన్స్ (3వ), హేజిల్‌వుడ్ (4వ), నాథన్ లైయన్ (8వ), మిచెల్ స్టార్క్ (10వ) స్థానాల్లో కొనసాగుతున్నారు.

# మూడో స్థానానికి పడిపోయిన ఇంగ్లండ్

లార్డ్స్ టెస్ట్‌లో టీమ్ ఇండియాను 22 పరుగుల తేడాతో ఓడించిన ఇంగ్లండ్ సిరీస్‌లో ఆధిక్యం సాధించినప్పటికీ ఆతిథ్య దేశానికి షాక్ తప్పలేదు. స్లో ఓవర్ రేట్ కారణంగా ఇంగ్లండ్‌పై మ్యాచ్ ఫీజు విధించడమే కాకుండా, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో రెండు పాయింట్లు కోల్పోయింది. దీని కారణంగా ఇంగ్లండ్ జట్టు పట్టికలో మూడో స్థానానికి పడిపోయింది.



# జడేజా బ్యాటింగ్ అద్భుతం : చతేశ్వర్ పుజారా



లార్డ్స్ టెస్ట్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ పోరాడినా 22 పరుగుల తేడాతో ఓటమి తప్పలేదు. ఈ ఓటమి తర్వాత ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా బ్యాటింగ్ గురించి అంతటా చర్చ జరుగుతోంది. స్టార్ ఆల్ రౌండర్ జడేజా మూడో టెస్టు మ్యాచ్‌లోని 2 ఇన్నింగ్స్‌లలో అర్థ సెంచరీలు సాధించాడు. కానీ కీలకమైన చివరి నిమిషాలలో భారీ షాట్లు ఆడటానికి ఆసక్తి చూపలేదు. దీనిపై మాజీ కోచ్ అనిల్ కుంబ్లే, మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, సౌరవ్ గంగూలీ వంటి దిగ్గజాలు జడేజా ఆటతీరుపై ప్రశ్నించారు. జడేజా కొంచెం రిస్క్ తీసుకోకూడదా? అని ప్రశ్నలు లేవనెత్తారు. హీరోచితంగా పోరాడినా మనకు అనుకూల ఫలితం రాకపోవడంతో జడేజాపై విమర్శలు, ప్రశ్నలకు చతేశ్వర్ పుజారా సమాధానం ఇచ్చాడు. జడేజా తన సంపూర్ణ మద్దతు ప్రకటించాడు.పిచ్ పరిస్థితి, మ్యాచ్ లో భారత కండీషన్ బట్టి జడేజా ఎలా బ్యాటింగ్ చేశాడని స్పష్టం చేశాడు. ఆ సమయంలో పరిస్థితికి తగ్గట్లుగా ఆడినా, జడేజా వేగంగా ఆడలేకపోయాడు. అసలే బంతి మెత్తబడింది. పిచ్ కూడా నెమ్మదిగా ఉంది. పైగా, అతనితో మరో ఎండ్ లో టెయిలెండర్లు బ్యాటింగ్ చేస్తున్నారు. అలాంటి పరిస్థితిలో, తక్కువ టార్గెట్ కావడంతో ఇంగ్లాండ్ బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ బ్యాటింగ్ చేశాడు. వీలు చిక్కినప్పుడు ఓవర్ కు ఓసారి స్ట్రైక్ రొటేట్ చేస్తూ బౌలర్లు తక్కువ బంతులు స్ట్రైకింగ్ తీసుకునేలా బ్యాటింగ్ ఆడాడు. అవకాశం వచ్చినప్పుడు వేగంగా ఆడాలని జడేజా భావించి ఉంటాడు. అతను పరిస్థితులను అర్థం చేసుకుని తెలివిగా బ్యాటింగ్ చేశాడని' అన్నారు.మిడాఫ్, కవర్స్ మధ్య ఖచ్చితంగా ఎక్కువ స్పేస్ ఉందని, ఆ వైపు జడేజా బంతిని తరలించాలని చూసే ఛాన్స్ ఉందని పుజారా అంగీకరించాడు. వాస్తవానికి ఇంగ్లాండ్ బౌలర్లు ఆ లెంగ్త్‌లో బౌలింగ్ చేయలేదని, దానివల్ల జడేజాకు ఆ దిశగా ఆ షాట్ ఆడటానికి వీలు కాలేదని అన్నాడు. బంతి మెత్తబడినప్పుడు అలా ఆడటం కూడా ఈజీ కాదు. జడేజా టెక్నిక్ ఇప్పుడు గతంలో కంటే మెరుగైంది. అతను ఇప్పుడు స్పిన్‌ను మాత్రమే కాకుండా, ఫాస్ట్ బౌలర్లను సైతం సమర్థవంతంగా ఎదుర్కొని బ్యాటింగ్ చేస్తున్నాడని జడేజాపై ప్రశంసలు కురిపించాడు.రవీంద్ర జడేజా తాజాగా టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో 109 సగటుతో ఏకంగా 327 పరుగులు చేశాడు. జడేజా వరుసగా 4 టెస్ట్ ఇన్నింగ్స్‌లలో హాఫ్ సెంచరీలు చేశాడు. తన కెరీర్‌లోనే బెస్ట్ ఫామ్‌లో ఉన్నాడని ఇది నిరూపిస్తుంది. అది కూడా ఇంగ్లాండ్ గడ్డమీద స్టార్ బ్యాటర్లకు మాత్రమే సాధ్యమయ్యే రికార్డు ఇదిసిరీస్‌లో చివరి టెస్ట్ మాంచెస్టర్ వేదికగా రవీంద్ర జడేజా నుండి మరో మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శనను భారత అభిమానులు ఆశిస్తున్నారు. స్టార్ బ్యాటర్లతో పోటీ పడి ఆల్ రౌండర్ జడేజా పరుగులు సాధిస్తున్నాడు.

# బ్రిటన్ కింగ్‌తో టీమ్ఇండియా ఫొటోషూట్



టీమ్ఇండియా పురుషుల, మహిళల క్రికెట్ జట్లు ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్నాయి. పురుషుల జట్టు ఇంగ్లాండ్?తో టెస్టు సిరీస్ ఆడుతుండగా, మహిళల టీమ్ ఆతిథ్య జట్టుతో వైట్ బాల్ సిరీస్?లో తలపడుతోంది. అయితే ఈ గ్యాప్?లో పురుష, మహిళల జట్లు మంగళవారం లండన్‌లోని సెయింట్ జేమ్స్ ప్యాలెస్‌లో కింగ్ చార్లెస్ %×××%ను మర్యాదపూర్వకంగా కలిశాయి.ఆయనతో కలిసి రెండు జట్లు, మేనేజ్?మెంట్ ఫొటో దిగారు. ఈ ఫ్రేమ్?లో ఆటగాళ్లతోపాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, రాజీవ్ శుక్లా ఉన్నారు. అనంతరం కింగ్ చార్లెస్ ప్లేయర్లతో సరదాగా కాసేపు ముచ్చటించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది.కాగా పురుషుల పర్యటనలో ఇప్పటికే మూడు టెస్టులు పూర్తయ్యాయి. తొలి, మూడో మ్యాచ్?ల్లో ఇంగ్లాండ్ నెగ్గగా, ఎడ్జ్?బాస్టన్?లో టీమ్ఇండియా విజయం సాధించింది. దీంతో ప్రస్తుతం ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఇరు జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ జూలై 23- 27 మధ్యలో జరగనుంది. ఈ టెస్టుకు మాంచెస్టర్ ఓల్డ్ టఫోర్డ్ వేదిక కానుంది. ఈ సిరీస్?లో టీమ్ఇండియా సజీవంగా ఉండాలంటే నాలుగో టెస్టు నెగ్గాల్సిందే. అప్పుడే భారత్ సిరీస్?పై ఆశలతో ఐదో టెస్టుకు వెళ్తుంది. ఇక హెడింగ్లీ వేదికగా జరిగిన తొలి టెస్టులో బ్యాటింగ్ అద్భుతంగా ఉన్నప్పటికీ, బౌలింగ్?లో విఫలమై మ్యాచ్ ఓడింది. తాజాగా లార్డ్స్ టెస్టులో సూపర్?గా ఆడింది. ఆల్?రౌండ్ ప్రదర్శన చేసినప్పటికీ ఓటమి ఎదురైంది. 193 పరుగుల ఛేదనలో జడేజా (61) పోరాడినప్పటికీ ఓటమి తప్పలేదు!మహిళల క్రికెట్ జట్టు అదరగొట్టింది. ఈ పర్యటనలో ఐదు మ్యాచ్?ల టీ20 సిరీస్ దక్కించుకుంది. ఈ సిరీస్?ను భారత్ మహిళల 3-2తో విజయం సాధించారు. కాగా, టీమ్ఇండియా ఉమెన్స్ జట్టు ఇంగ్లాండ్ గడ్డపై టీ20 సిరీస్ నెగ్గడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక ఇంగ్లాండ్?తో వన్డే సిరీస్? ఆడాల్సి ఉంది. బుధవారం ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇందులో మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. టీ20 సిరీస్ నెగ్గిన జోష్?లో వన్డే సిరీస్?నూ పట్టేయాలని టీమ్ఇండియా అభిమానులు ఆశిస్తున్నారు.


# రోహిత్, కోహ్లీ ఉంటే మూడో టెస్టులో ఇండియా గెలిచేదేమో!

## బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వ్యాఖ్యా

దిగ్గజ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత యువ టీమిండియా.. తొలిసారిగా ఇంగ్లాండ్ పర్యటన చేస్తూ, ఆకట్టుకుంటుంది. ఐదు టెస్టుల సిరీస్ లో తొలి మూడు మ్యాచ్ లు ముగిసేసరికి 1-2తో వెనుకంజలో నిలిచినా, ఇప్పటివరకు జరిగిన ఈ టెస్టుల్లో మన టీమే పైచేయి సాధించింది. మ్యాచ్ లో చాలా భాగం వరకు ఆధిపత్యం ప్రదర్శించింది. ఇక మూడో టెస్టులో అనుభవం లేక పోవడం వల్ల టీమిండియాకు ఓటమి పాలైందని పేర్కొంటున్నారు చాలామంది. ముఖ్యంగా రోహిత్, కోహ్లీ ఉంటే కథ వేరుగా ఉండేదని, ఈ మ్యాచ్ లో కచ్చితంగా విజయం సాధించేవారమని భారత అభిమానులు చర్చ జరుపుతున్నారు. తాజాగా దీనిపై బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వ్యాఖ్యానించారు. రోహిత్, కోహ్లీ రిటైర్మెంట్ పై ప్రకటన చేశారు. మూడో టెస్టులో ఈ దిగ్గజాలు ఉంటే బాగుండేదని, కచ్చితంగా గెలిచే వారమనే వ్యాఖ్యలతో శుక్లా ఏకీభవించారు. అయితే వారి రిటైర్మెంట్ నిర్ణయం వెనకాల బీసీసీఐ పాత్ర ఏమీ లేదని పునరుద్ఘాటించారు. రిటైర్మెంట్ అనేది సొంత నిర్ణయమని, దీనిపై బోర్డు కలగ జేసుకోలేదని పేర్కొన్నారు. ఏ ఆటగాడిని కూడా రిటైరవ్వాలని బోర్డు ఆదేశించ జాలబోదని తెలిపారు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచాక రోకో ద్వయం.. పొట్టి ఫార్మాట్ కు టాటా చెప్పారు. అలాగే ఈ ఏడాది ఆస్ట్రేలియా పర్యటన తర్వాత సడెన్ గా ముందు రోహిత్, ఆ తర్వాత కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలికారు. అయితే వన్డేలకు మాత్రం అందుబాటులో ఉంటామని వెల్లడించారు. ఈ దిగ్గజాలు వన్డేలకు అందుబాటులో ఉండటం మంచి పరిణామమని శుక్లా పేర్కొన్నారు. ఇక ఈ పర్యటనకి ముందు జట్టులో తన స్థానంపై ఎదురైన ప్రశ్నలకు గిల్ అద్భుతంగా సమాధామనిచ్చాడని శుక్లా పేర్కొన్నారు. ఒక డబుల్ సెంచరీ, రెండు సెంచరీలతో సిరీస్ లో టాప్ స్కోరర్ గా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఆటగాడిగానే కాకుండా కెప్టెన్ గా కూడా గిల్ ఆకట్టుకున్నాడని ప్రశంసించారు. ఇక ఈ సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన గిల్.. ఇంగ్లాండ్ లో ఒక సిరీస్ లో అత్యధిక రన్స్ చేసిన భారత బ్యాటర్ గా రికార్డులకెక్కాడు. మరోవైపు నాలుగో టెస్టులో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాను ఆడించాలని మాజీ కోచ్ అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. నాలుగో టెస్టుకు ఇంకా వారం రోజులకుపైగా వ్యవధి ఉండటంతో బుమ్రాను ఆడిస్తే బాగుంటుందని, బుమ్రా లేకపోతే, జట్టు ఓడిపోయే ప్రమాదముందని తెలిపాడు. నాలుగో టెస్టులో భారత్ ఓడితే సిరీస్ ఫలితం తేలి పోతుందని, అందుకే బుమ్రాను ఆడించాలని సూచించాడు. నిజానికి ఈ సిరీస్ కంటే ముందే, వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లో భాగంగా కేవలం మూడు టెస్టులు మాత్రమే జస్ ప్రీత్ బుమ్రా ఆడతాడని హెడ్ కోచ్ గౌతం గంభీర్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఈనెల 23 నుంచి మాంచెస్టర్ లో నాలుటో టెస్టు ప్రారంభం కానుంది.



# షోయబ్ బషీర్ స్థానంలో జట్టులోకి వెటరన్ లియామ్ డాసన్



ఇండియాతో మాంచెస్టర్ తో ఈనెల 23 నుంచి ప్రారంభమయ్యే నాలుగో టెస్టుకు సంబంధించి ఇంగ్లాండ్ కీలక మార్పు చేసింది. గాయపడిన స్పిన్నర్ షోయబ్ బషీర్ స్థానంలో వెటరన్ లియామ్ డాసన్ ను జట్టులోకి తీసుకుంది. మూడో రోజు రిషభ్ పంత్ కొట్టిన బంతిని అందుకునే ప్రయత్నంలో బషీర్ గాయపడిన సంగతి తెలిసిందే. అతని ఎడమ చేతి చిటికెన వేలు విరగడంతో సర్జరీ చేయనున్నారు. దీంతో మిగతా రెండు టెస్టులకు తనను జట్టు నుంచి తప్పించారు. ఆ స్థానంలో డాసన్ ని ఎంపిక చేశారు. నిజానికి బషీర్ స్థానంలో రెహాన్ అహ్మద్, జాక్ లీచ్, టామ్ హార్ట్ లీ పోటీ పడినా, కౌంటీల్లో చాలా అనుభవం ఉన్న డాసన్ కే ఇంగ్లాండ్ ఓటేసింది. తను చివరిసారిగా 2017లో సౌతాఫ్రికాపై టెస్టు ఆడాడు. అయితే ఇప్పటివరకు తను మూడు టెస్టులు ఆడగా, కేవలం ఏడు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. అయితే దేశవాళీల్లో అతను నిలకడగా రాణిస్తుండటంతో, తిరిగి రీ ఎంట్రీ దక్కింది. నిజానికి లెఫార్మ్ స్పిన్నరైన డాసన్.. వికెట్ కు వికెట్ అక్యూరెట్ గా బౌలింగ్ చేయగలడు. ఇక అతడికి బ్యాటింగ్ సామర్థ్యం కూడా ఉంది. 35 ఏళ్ల డాసన్ ఇప్పటివరకు 212 మ్యాచ్ లు ఆడగా, 371 వికెట్లు తీశాడు. సగటు 31.5 కావడం విశేషం. ఇక బ్యాటింగ్ లో 35కి పైగా సగటుతో 56 ఫిఫ్టీలు, 18 సెంచరీలు కూడా చేశాడు. నాలుగో టెస్టులో డాసన్ ఆడినట్లయితే ఇంగ్లాండ్ లోయర్ ఆర్డర్ మరింత పటిష్టమవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. మరోవైపు మూడో టెస్టు మూడో రోజు గాయపడినప్పటికీ, అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లో బషీర్ తన ఉనికిని చాటుకున్నాడు. ముఖ్యంగా బ్యాటింగ్ లో రెండు పరుగులు చేసిన బషీర్.. బౌలింగ్ లో మాత్రం కీలక వికెట్ ను సాధించాడు. పదో వికెట్ అయిన మహ్మద్ సిరాజ్ ను ఔట్ చేయడంలో ఇంగ్లాండ్ పేసర్లు చేతులెత్తేస్తే, బషీర్ మాత్రం అతడిని ఔట్ చేసి, జట్టుకు విజయాన్ని ఖాయం చేశాడు. ఎడమ చేతికి కట్టుతోనే తను బ్యాటింగ్, బౌలింగ్ చేయడం విశేషం. మరోవైపు దేశవాళీల్లో నిలకడగా రాణించడంతోనే డాసన్ ని జట్టులోకి తీసుకున్నట్లు ఇంగ్లాండ్ సెలెక్టర్ ల్యూక్ రైట్ స్పష్టం చేశాడు. హాంప్ షైర్ తరపున తను అద్భుతంగా రాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశాడు. ఇక గతనెలలో వెస్టిండీస్ తో జరిగిన టీ20 సిరీస్ లోనూ డాసన్ అడాడు. ఈ సిరీస్ లో ఐదు వికెట్లు తీసి ఉమ్మడి అత్యుత్తమ బౌలర్ గా నిలిచాడు. ఇలాంటి ప్రదర్శనే నాలుగో టెస్టులో కొనసాగించాలని తను భావిస్తున్నాడు. నాలుగో టెస్టుకు ఇంగ్లాండ్ స్క్వాడ్: బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెతెల్, హేరీ బ్రూక్, బ్రైడెన్ కార్స్, జాక్ క్రాలీ, లియామ్ డాసన్, బెన్ డకెట్, ఒల్లీ పోప్, జో రూట్, జేమీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్.



# రవితేజకు పితృవియోగం

డిసెంబర్

## రాజగోపాల్ మృతికి పలువురు సంతాపం

టాలీవుడ్‌లో మరో విషాదం నెలకొంది. మాస్ మహారాజా రవితేజ తండ్రి రాజగోపాల్ రాజు (90) మంగళ వారం రాత్రి కన్నుమూశారు. గత కొంత కాలంగా వయో భారం, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన హైదరాబాదులోని రవితేజ నివాసంలో తుది శ్వాస విడిచారు. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు వారి కుటుంబ సభ్యులకు సోషల్ మీడియా ద్వారా తమ సంతాపం తెలిపారు. రవితేజ తండ్రి భూపతి రాజు రాజగోపాల్ వృత్తి రీత్యా ఫార్మసిస్ట్ గా పని చేసేవారు. ఈ నేపథ్యంలో ఆయన పలు ప్రాంతాలలో ఉద్యోగం చేయాల్సి రావడంతో తాను అనేక ప్రాంతాలు చిన్నప్పుడే తిరగాల్సి వచ్చిందని రవితేజ పలు సందర్భాలలో పంచుకున్నారు. అలా అనేక ప్రాంతాలలో పనిచేస్తూ రావడంతోనే రవితేజకు అనేక యాసలు ఒంటబట్టాయని కూడా సన్నిహితులు చెబుతూ ఉంటారు.ఇక రాజగోపాల్ రాజుకు ముగ్గురు కుమారులు రవితేజ, రఘు, భరత్ రాజు. ఇక భూపతి రాజు రాజగోపాల్ రాజు స్వగ్రామం ఆంధ్ర ప్రదేశ్ లోని జగ్గంపేట. మెగాస్టార్ చిరంజీవి సహా చాలా మంది ప్రముఖులు రవితేజ తండ్రి మృతికి సంతాపం తెలియ జేస్తున్నారు. ఈ సందర్భంగా చిరంజీవి తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా.. సోదరుడు రవి తేజ తండ్రి రాజ గోపాల్ రాజు గారి మరణవార్త విని చాలా బాధపడ్డాను. ఆయన్ని ఆఖరిసారిగా వాల్తేర్ వీరయ్య సెట్లో కలిశాను. ఈ కష్ట సమయంలో ఆయన కుటుంబానికి నా హృదయ పూర్వక సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను అని మెగాస్టార్ చిరంజీవి ఓ పోస్ట్ సైతం పెట్టారు.



# తల్లిదండ్రులైన కియారా, సిద్ధార్థ దంపతులు

బాలీవుడ్ స్టార్ కపుల్ కియారా అద్వానీ మరియు సిద్ధార్థ్ మల్హోత్రా దంపతులు తల్లిదండ్రులయ్యారు. మంగళవారం రాత్రి నటి కియారా అద్వానీ పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ముంబైలోని హెచ్.ఎన్. రిలయన్స్ ఆసుపత్రిలో కియారా ప్రసవించినట్లు బాలీవుడ్ మీడియా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు- వైద్యులు తెలిపారు. ఇక కియారా, సిద్ధార్థ్ తల్లిదండ్రులు అవ్వడంతో వారికి బాలీవుడ్ ప్రముఖులతో పాటు సన్నిహితులు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తాము తల్లిదండ్రులైన విషయాన్ని కియారా-సిద్ధార్థ్‌లు సోషల్ మీడియాలో తెలుపుతూ.. మా హృదయాలు ఆనందంతో నిండిపోయాయి, మా ప్రపంచం పూర్తిగా మారిపోయింది. మాకు ఒక ఆడపిల్ల పుట్టింది, ఇది నిజంగా దేవుడిచ్చిన వరం అంటూ ఈ జంట రాసుకోచ్చింది. 'షేర్షా' సినిమా టైంలో ప్రేమలో పడిన ఈ జంట 2023 ఫిబ్రవరిలో పెళ్లి చేసుకుంది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి 28న తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు- కియారాతో పాటు- సిద్ధార్థ్ మల్హోత్రా సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. సినిమాల విషయానికి వస్తే.. కియారా ప్రస్తుతం హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో వస్తున్న వార్ 2 చిత్రంలో నటిస్తుంది. సిద్ధార్థ్ మల్హోత్రా జాన్వీ కపూర్‌తో కలిసి పరమ్ సుందరి అనే సినిమాలో నటిస్తున్నాడు.

# ఓటిటికి రెడీ అవుతున్న తమ్ముడు

వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న నితిన్.. ఈసారి కెరీర్‌లో నిలబడాలంటే ఖచ్చితంగా హిట్ కొట్టాలనే ఉద్దేశంతో 'తమ్ముడు' సినిమాకు ఓకే చెప్పారు. కానీ దర్శకుడు వేణు శ్రీరామ్ తెరకెక్కించిన ఈ మూవీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. వర్ష బొల్లమ్మ - సప్తమి గౌడ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం, జూలై 4న థియేటర్లలో విడుదలై మిక్స్డ్ టాక్‌తో కలెక్షన్ల పరంగా బలహీనపడింది. ఈ మూవీతో హిట్ కొట్టాలని అనుకున్న నితిన్ కలలు కల్లలయ్యాయి. బాక్సాఫీస్ జర్నీ ప్రారంభించినప్పటి నుంచి ఒక్కసారి కూడా ఈ చిత్రం పాజిటివ్ రిజల్ట్ చూపించలేకపోయింది. కీలకమైన వీకెండ్‌లోనూ కనీస కలెక్షన్ కూడా రాలేదు. దీంతో, చిత్రబృందం త్వరగానే ఓటీటీ రిలీజ్‌కు మారుతున్నట్లు- తెలుస్తోంది. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఆగస్టు 1 నుంచి స్ట్రీమింగ్ కి వచ్చేస్తుందిని తెలుస్తుంది.



# వార్-2పై పెరుగుతున్న అంచనాలు

## డిఫరెంట్ రోల్‌తో ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ


ఆడియన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న స్పై యాక్షన్ థ్రిల్లర్ 'వార్ 2'. 2019లో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కాంబినేషన్‌లో వచ్చిన మూవీ భారీ హిట్ అయ్యింది. అదే సిరీస్‌కు ఇది సీక్వెల్. ఈసారి కథ మరింత ఇంటెన్స్‌గా ఉండబోతుందన్న అంచనాలు ఉన్నాయి. హృతిక్ మళ్లీ రా ఏజెంట్ మేజర్ కబీర్ ధాలివాల్ పాత్రలో కనిపించబోతుండగా, ఎన్టీఆర్ తొలిసారిగా హిందీ లో పెద్ద స్కోప్ ఉన్న ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నాడు. ఈ చిత్రానికి అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా, అలాగే, యష్ రాజ్ ఫిలిమ్స్ అధినేత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇక కియారా అద్వానీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీ నుంచి, అభిమానుల ఎదురు చూపులకు చెక్ పెడుతూ తాజాగా మరో ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది. ఈ భారీ ప్రాజెక్ట్ నుంచి కౌంట్‌డౌన్ పోస్టర్ విడుదలై బజ్ పెంచింది. తాజాగా విడుదలైన ఈ కౌంట్‌డౌన్ పోస్టర్‌లో ఎన్టీఆర్ పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించారు. మాస్క్‌తో, టెన్నింగ్ గ్లాస్‌లు ధరించి, బ్లాక్ గేర్‌లో కనిపించిన ఎన్టీఆర్ లుక్ ఫ్యాన్స్‌కి ఫుల్ మాస్ హై ఇచ్చింది. ఆయన ఎక్స్ వేదికగా ఈ పోస్టర్‌ను పంచుకోవడం కూడా మరో హైలైట్. ఇక అభిమానులు 'విలన్ అయినా వీర్‌గా ఉన్నాడు', 'డార్క్ షేడ్స్‌లో ఎన్టీఆర్ ఓ రేంజ్' అంటూ కామెంట్లతో సోషల్ మీడియాలో ముంచెత్తుతున్నారు.




# ఏ సినిమాలో నటించకున్నా హిట్ కొట్టబోతున్నా

## బాహుబలి రీ రిలీజ్ పై రానా వ్యాఖ్య

రాజమౌళి సృష్టించిన కలాఖండం బాహుబలి మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అక్టోబర్ 31న దీన్ని ప్రేక్షకుల ముందుకు తెస్తున్నారు. అయితే రెండు పార్టులను కలిపి ఒకే దాంట్లో చూపిస్తామని ఇప్పటికే రాజమౌళి ప్రకటించారు. రెండు పార్టులు అంటే రన్ టైమ్ భారీగా ఉంటుందనే ప్రచారం మొదలైంది. కొందరేమో 5 గంటలు ఉంటుందని.. ఇంకొందరేమో 4 గంటలకు పైగా ఉంటుందని పోస్టులు పెడుతున్నారు. మరీ అన్ని గంటలు అంటే థియేటర్లలో ప్రేక్షకులు చూస్తారా అంటూ నెగెటివ్ టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఈ టైమ్ లో హీరో రానా స్పందించారు. ఆయన నిర్మాతగా వ్యవహరించిన 'కొత్తపల్లిలో ఒకరోజు' మూవీ 18న రిలీజ్ కాబోతోంది. రానా వరుసగా ప్రమోషన్లలో పాల్గొంటున్నాడు.ఓ ఇంటర్వ్యూలో బాహుబలి రన్ -టైమ్ గురించి ప్రశ్న ఎదురవగా స్పందించాడు. 'రన్ టైమ్ ఎంత ఉన్నా నాకు హ్యాపీనే. ఎందుకంటే నేను ఈ ఏడాది ఎలాంటి సినిమాలు చేయకపోయినా నాకు బ్లాక్ బస్టర్ రాబోతోంది. కొందరేమో 5 గంటలు అంటూ పోస్టులు పెడుతున్నారు. అన్ని గంటలు ప్రేక్షకులు సీట్లలో కూర్చుంటారా లేదా అన్నది సందేహమే. కానీ రాజమౌళి ఏం చేసినా ఆలోచించే చేస్తారనే నమ్మకం నాకుంది. రన్ టైమ్ గురించి నాకు ఎలాంటి క్లారిటీ లేదు. దాని గురించి రాజమౌళికే తెలియాలి. ఆయన నాకేం చెప్పలేదు. రన్ -టైమ్ విషయంలో ఎలాంటి టె-న్షన్ పడాల్సిన అవసరం లేదు. ప్రేక్షకులను దృష్టిలో ఉంచుకునే రాజమౌళి డిజైన్ చేస్తారు అంటూ తెలిపాడు. అక్టోబర్ 31న ది బాహుబలి-ఎపిక్ పేరుతో సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. బాహుబలి రెండు పార్టుల్లోని కథకు ఎక్కడా భంగం కలగకుండా ఒకే సినిమాగా తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.




EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685